జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 83 విశాఖపట్నం | మంగళవారం 08, డిసెంబర్ 2020 | 8 పేజీలు | వెల : 5.00

## బాధితులకు సీఎం వైఎస్ జగన్ పరామర్శ






ఏలూరు (ప్రజాపాలన) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరుకు చేరుకున్నారు. హెలీప్యాడ్ నుంచి నేరుగా ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చేరుకున్న సీఎం అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. సీఎం జగన్ వెంట మంత్రి పేర్ని నాని, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఉన్నారు. బాధితుల పరామర్శ అనంతరం జడ్పీ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం దేవరపల్లికి చేరుకొని గోపాలపురం ఎమ్మెల్యే తల్లారి వెంకట్రావు కుమార్తె వివాహ రిసెప్షన్‌కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. కాగా, ఏలూరులో పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలియగానే సీఎం జగన్ ఆదివారం ఉదయం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్లనానితో మాట్లాడారు. తక్షణం తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులను స్వయంగా పరామర్శించడమే కాకుండా వారికి అందుతున్న చికిత్సను పర్యవేక్షించాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో మంత్రి నాని ఆదివారం ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో బాధితులను పరామర్శించడమే కాకుండా వైద్యపరంగా తీసుకోవాల్సిన చర్యలను అధికారులతో స్వయంగా పర్యవేక్షించారు. సీఎం ఆదేశాలతో వైద్య ఆరోగ్యశాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఏలూరులో బాధితులను పరామర్శించి అస్వస్థతకు దారితీసిన కారణాలపై పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ఘటనకు దారితీసిన కారణాలు, పరిస్థితులను స్వయంగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి ఏలూరులో పర్యటించి అధికారులతో సమావేశంకానున్నారు.

## సాయుధ దళాల కుటుంబాలకు గవర్నర్ సత్కారం




రాజ్‌భవన్ (ప్రజాపాలన) : దేవ సరిహద్దులో రక్షణలో అసువులు బాస్తున్న సాయుధ దళాల సిబ్బందిని స్మరించుకోవటం అత్యావశ్యకమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. విజయవాడ రాజ్ భవన్ దర్బార్ హాల్లో సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతావని రక్షణలో వీర మరణం పొందిన సాయుధ దళాల కుటుంబ సభ్యులను గవర్నర్ ప్రత్యేకంగా సన్మానించారు. మాతృభూమి రక్షణలో సైనికులు చూపిన ధైర్య సాహసాలు, త్యాగాలను పతాక దినోత్సవ వేడుకలు గుర్తుచేస్తాయని గవర్నర్ ప్రస్తుతించారు. జెండా దినోత్సవ నిధికి దేశ ప్రజలంతా తమ వంతు సహకారం అందించటం, సైనికుల కుటుంబాల పట్ల మన సంఘీభావాన్ని తెలియచేయటమేనని గవర్నర్ బిశ్వ భూషణ్ అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగానే, సువిశాల భారతావని రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ నుంచి ఎందరో వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలారన్నారు. పతాక దినోత్సవ నిధికి ప్రతి ఏటా క్రమం తప్పకుండా సహకారం అందించడానికి అంగీకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. సాయుధ దళాల పతాక నిధికి ప్రజల నుంచి విరాళాలు సేకరించటంలో ప్రథమ స్థానం దక్కించుకున్న కర్నూలు జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి.రాచయ్య, ద్వితీయ స్థానంలో నిలిచిన పశ్చిమ గోదావరి జిల్లాసైనిక సంక్షేమ అధికారి కె.వి.ఎస్. ప్రసాద రావు, జిల్లా సంయిక్త పాలనాధికారి తేజ్ భరత్, తృతీయ స్థానం దక్కించుకున్న తూర్పు గోదావరి జిల్లా సైనిక సంక్షేమ విభాగం నుండి జె.మల్లికార్జున రావులను గవర్నర్ ఈ సందర్భంగా అభినందించారు. 2019 సంవత్సరానిగాను సాయుధ దళాల పతాక నిధి సేకరణలో పతాకాల విక్రయం, హుండీల ద్వారా గరిష్ట వసూళ్లను సాధించడానికి వీరు ప్రత్యేకంగా కృషి చేసారు. దేశ రక్షణలో ప్రాణాలు వదిలిన విశాఖపట్నంకు చెందిన సమ్మింగి తులసీరామ్ భార్య, వీరనారి రోహిణికి గవర్నర్ ఈ సందర్భంగా నగదు పురస్కారాన్ని అందించారు. కార్యక్రమంలో అంతరంగిక శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయ కుమార్, రాష్ట్ర సైనిక సంక్షేమ బోర్డు సంచాలకులు యమ్ డి హసన్ రెజా, సహాయ సంచాలకులు వివి రాజా రావు, రాజ్ భవన్ సంయిక్త కార్యదర్శి శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

## రైతుల మనోభావాలను గౌరవిస్తున్నాం

### వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు



అమరావతి(ప్రజాపాలన) : దేశవ్యాప్తంగా రైతు సంఘాల ఆందోళనల్లో నేపథ్యంలో రైతుల మనోభావాలను గౌరవిస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంతో రైతులు జరుపుతున్న చర్చలు ఫలప్రదం కావాలని.. కనీస మద్దతు ధర విషయంలో తగిన పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు రైతు సంఘాలు ఆందోళనలను జరుపుకోవాలని సూచించారు. "రైతు సంఘాలు ఎటువంటి హింసాత్మక సంఘటనలకు తావివ్వకుండా, మధ్యాహ్నం 1 గంట లోపు.. బంద్‌ను ముగించుకుంటే ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉంటుంది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు కూడా మధ్యాహ్నం 1 గంట తర్వాతే తెరవాలని ఆదేశిస్తున్నాం. అలాగే 1 గంట వరకూ బస్సు సర్వీసులను నడపవద్దని ఆర్టీసీని కూడా ఆదేశిస్తున్నాం. విద్యాసంస్థలను రేపు పూర్తిగా మూసివేయాల్సిందిగా కూడా ఆదేశిస్తున్నాం. బంద్ పూర్తి స్వచ్ఛందంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని రైతు సంఘాలకు విజ్ఞప్తిచేస్తున్నాం. మరొక విషయాన్నికూడా ప్రజల దృష్టికి తీసుకువస్తున్నాం. నిజానికి కేంద్రంలో వ్యవసాయ బిల్లులకు చంద్రబాబు పార్టీ బేషరతుగా, గట్టిగా ఆరోజు మద్దతు పలికిన విషయం అందరికీ తెలిసిందే. అదే సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కనీస మద్దతు ధర ( ఎంఎస్‌పీ)కు పూర్తి భరోసా ఇస్తున్నామన్న కేంద్ర ప్రభుత్వ హామీ నేపథ్యంలో మాత్రమే, రైతుల ప్రయోజనాలకు ఎటువంటి విఘాతం కలగదన్న కేంద్ర ప్రభుత్వ హామీ నేపథ్యంలోనే వ్యవసాయ బిల్లులకు షరతులతో కూడిన మద్దతు పలికిన విషయంకూడా అందరికీ తెలుసు. కాని ఈరోజు, చంద్రబాబు మరో యూటర్న్ తీసుకుని జిల్లాకేంద్రాల్లో కలెక్టర్లకు రేపు విజ్ఞాపనలు ఇవ్వాల్సిందిగా నిర్ణయించారని మీడియా ద్వారా వింటున్నాం. పార్లమెంటులో బిల్లులకు బేషరతుగా మద్దతు పలికి, ఇప్పుడు జిల్లాకలెక్టర్లకు చంద్రబాబు పార్టీ విజ్ఞాపనలు ఇవ్వడం ఎంతటి దిగజారుడు రాజకీయమో అందరికీ కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ చట్టాల అంశంలో కలెక్టర్లకు ఏం పాత్ర ఉంటుంది? వ్యవసాయ బిల్లులు సెప్టెంబరులో ఆమోదం పొందితే నవంబరు వరకూ కనీసం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వానికి ఒక ఉత్తరం ముక్కకూడా రాయలేదు. ఇవాళ కూడా ఢిల్లీ వెళ్లి గతంలో మాదిరిగా ఒక ధర్నా చేస్తాననికూడా ప్రకటించడంలేదు. మరి ఎందుకు ఈ డ్రామాలు. కేంద్ర ప్రభుత్వానికి, రైతులకు మధ్య జరుగుతున్న చర్చలు త్వరలోనే సఫలమై మంచి పరిష్కారాలు లభించాలని కోరుకుంటున్నాం. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మే పార్టీగా, రైతుపక్షపాత ప్రభుత్వంగా ప్రకటిస్తున్నామని" మంత్రి కురసాల పేర్కొన్నారు.

## ఏలూరు ఘటనపై మంత్రి ఆళ్ల నాని సమీక్ష



ఏలూరు (ప్రజాపాలన) : ఏలూరు ఘటనపై ప్రభుత్వాసుపత్రిలో డిప్యూటీ సీఎం, వైద్యారోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే అబ్బాయ చౌదరి, కలెక్టర్, వైద్యాధికారులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ ఈ తరహా కేసులను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కృషిచేయాలని సూచించారు. తొమ్మిది వార్డులకు ప్రత్యేక డాక్టర్‌ను నియమించడంతో పాటు.. ప్రతి 9 బెడ్లకు ఒక డాక్టర్ అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. 84 వైద్య శిబిరాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారం పాటు ఏలూరు పరిసర ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో శానిటేషన్ చేయాలన్నారు. విజయవాడ, గుంటూరు ప్రభుత్వాస్పత్రుల్లో నోడల్ ఆఫీసర్స్ నియమించడంతో పాటు, మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులను ఆళ్ల నాని ఆదేశించారు. "చికిత్సపొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి. అన్ని గ్రామ సచివాలయాల్లో వైద్య శిబిరాలు కొనసాగించాలి. అన్నివిధాలా సిద్ధంగా ఉండాలని వైద్యులకు మంత్రి ఆళ్ల నాని సూచించారు.

PAY BACK TO SOCIETY
SNEHA CLUB
SNEHA GROUP OF ORGANISATIONS
20 YEARS CELEBRATIONS
SNEHA MACS

స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
12 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 32,300 మందిసభ్యులతో 40 కోట్ల టర్నోవర్‌తో ప్రగతి పథంలో దూసుకుపోతున్న సంస్థ
స్నేహక్లబ్ 20 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భగా
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు కానుకగా
మీ డిపాజిట్ 6 సం|| కే రెట్టింపు (Double)
డిపాజిట్ మీద 6 సం||లు కాలపరిమితి తప్పనిసరి
For further details contact
8886699256, 7036355522,
9948725373, 8886699235
కార్పొరేట్ ఆఫీస్: 6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004
రిజిస్టర్ నెం. AMC/VSP/DCO/2008/2446 DATED 07-03-2008
మెయిన్ ఆఫీస్: డోర్ నెం.50-61-3,
సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-16

## కోవిడ్ కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి







నరసరావుపేట. ప్రజాపాలన : నరసరావుపేట నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో కోవిడ్ కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మునిసిపల్ కమిషనర్ మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



కారంపూడి ప్రజాపాలన : పట్టణంలో హరిజన కాలనీ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆశయాల కోసం ప్రతి నిత్యం పాటుపడుతూ అందరం కలిసి పేదల సంక్షేమ కోసమే కలిసికట్టుగా నడుస్తూ అందరూ కులమత బేధాలు లేకుండా కలిసిమెలిసి ఉండి ప్రపంచ దేశాలలో భారత దేశానికి ప్రత్యేక స్థానం ఎప్పటికి ఉంటుంది అని నిరూపించాలి అని ఈ సందర్భంగా వారు తెలిపారు . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పల్నాడు నాలెడ్జ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ వర్ధంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజికవర్గం మాల మహానాడు అధ్యక్షుడు మామిళ్లపల్లి దాసు.. ఎన్ రాజీవ్. కె. రాంబాబు. ఎమ్.శ్రీనివాసరావు..కె రామకృష్ణ. జూన్సన్ మాస్టర్. బెజ్జం రాజా ఎన్ కిషోర్. ఎమ్ దుర్గా ప్రసాద్. కె మల్లేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట. ప్రజాపాలన : మార్కెట్ యార్డ్ లో పత్తి కొనుగోలు పై ఆకస్మిక తనిఖీలు చేసి యాడ్ లోనే పత్తి పత్తి కొనుగోలు చేయాలని ఆదేశాలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , మార్కెట్ యాడ్ చైర్మన్ హనీఫ్ , మరియు అధికారులు పాల్గొన్నారు.

## డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు తగ్గించాలి సిఐటియు నిరసన




చల్లపల్లి(ప్రజాపాలన): పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని కోరుతూ చల్లపల్లి బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు 216 జాతీయ రహదారిపై కార్మికులు కొద్దిసేపు నిరసన తెలపడంతోపాటు పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అన్నం గగారిన్,పి వి.సాంబశివరావు,దావీదు శ్రీనివాసరావుల తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తరలింపును అడ్డుకున్న టిడిపి నేతలు



చల్లపల్లి(ప్రజాపాలన):నడకుదురు ఇసుక క్వారీ నుండి పెద్ద ఎత్తున ఇసుక తరలి పోవడంతో టిడిపి నేతలు ఇసుక తరలింపును అడ్డుకుని ఇసుక క్వారీలో నిరసన తెలిపారు చల్లపల్లి మండలం నడకుదురు ఇసుక క్వారీ గత కొన్ని సంవత్సరాల నుండి మూతపడింది దీంతో కార్మికులు ఉపాధిని కోల్పోయి రోడ్డున పడ్డారు అనేక దఫాలుగా కార్మిక



కుటుంబాలు ప్రజా ప్రతినిధులకు కలిసి క్వారీ తెరిపించాలని అధికారులను కోరారు అయినా ఫలితం లేకుండా పోయింది అప్పటినుండి నడకుదురు నుండి ఇసుక పెద్ద ఎత్తున క్రమంగా బయటికి తరలి పోతోంది అధికారులు పట్టీపట్టనట్లు ఉండడంతో ఇసుక అక్రమ తరలింపు అడ్డులేకుండా పోయింది సోమవారం క్వారీలో ఏకంగా పొక్లె యిన్ ఏర్పాటుచేసి ఇసుకను బయటకు తరలిస్తున్నారు త్రవ్విన ఇసుకను టిప్పర్ల సహాయంతో నేషనల్ హైవే రహదారి నిర్మాణానికి తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి మోపిదేవి జాతీయ రహదారిలో పంట కాలవపై వంతెన స్లాబు శిధిలమై అతి పెద్ద రంధ్రం పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది దీంతో వాహనాల రాకపోకలను దారి మళ్లించారు వెంటనే వంతెనపై పడిన రంధ్రాన్ని పూడ్చి వాహనాల రాకపోకలను పునరుద్ధరించడానికి పనులకు ఉన్నతాధికారుల అనుమతితో ఇసుకను తరలింపుకు శ్రీకారం చుట్టారు కానీ క్వారీ వద్ద రెవెన్యూ అధికారులు ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున బయటికి తరలిపోతుంది అనుమతించిన ప్రాంతం కాకుండా రోడ్డు నిర్మాణానికి పెద్ద ఎత్తున ఇసుక వెళ్లిందని టిడిపి నేతలు విమర్శిస్తున్నారు ఈ నేపథ్యంలో నడకుదురు క్వారీలో జరుగుతున్న త్రవ్వకాలను టిడిపి నేతలు పరిశీలించారు టిడిపి నేతలు క్వారీకి వెళ్ళగానే అక్కడ నుండి ఇసుక బయటికి తరలించడంతో పాటు టిప్పర్లతో వెళ్లిపోయారు రెవెన్యూ అధికారులు పెద్ద ఎత్తున ఇసుక తవ్వకాలు జరుగుతున్న పట్టించుకోలేదని ఆరోపణలను టిడిపి నేతలు గుప్పిస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మోర్ల రాంబాబు,యార్లగడ్డ శ్రీనివాసరావు,నబి గోరి,నిడమనూరు దిలీప్,మాజీ సర్పంచ్ సురేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ట్రయ్ సైకిళ్ళు పంపిణీ



ప్రజాపాలన పొన్నూరు : ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కు వాకర్ స్టాండ్లు మూడు చక్రాల సైకిళ్ళు అందించామని ఎం ఈ ఓ రుద్ర పాటి శోభా చంద్ తెలిపారు. స్థానిక భవిత సెంటర్ లో సోమవారం ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు మూడు చక్రాల సైకిల్ స్టాండ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలతో ప్రయత్నిస్తే ఏ పని అయినా సులభంగా సాధించవచ్చని చెప్పారు కృషి పట్టుదలతో విజయాలను తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ విజయ్ కుమార్ గంగా కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవయే రోటరీ లక్ష్యం: రోటరీ గవర్నర్




వేటపాలెం, ప్రజాపాలన: సమాజ సేవయే రోటరీ లక్ష్యమని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.వి హనుమంతరెడ్డి అన్నారు. రామన్నపేట పంచాయతి శివారులో వేంచేసియున్న శ్రీ కనక నాగవరపమ్మ దేవస్థానంలో రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం అధ్వర్యంలో కార్తీక వనసమారాధన కార్యక్రమం



నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.వి హనుమంతరెడ్డి, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఏ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు పొగడదండ రవికుమార్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం రోటరీ క్లబ్ 1985లో సంకల్పించి 99.5 శాతం




విజయం సాధి%శీ%చామన్నారు. అలాగే అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నమన్నారు. అందులో భాగంగా ఈ రోజు డిస్ట్రిక్ట్ గవర్నర్ చేతులు మీదుగా వేటపాలెం పంచాయతీకి చెత్త సేకరణ రిక్షా ఇస్తున్నామన్నారు. నిత్యం సమాజ సేవ కోసం పాటు పడే పాత్రికేయులను షాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందచేశామన్నారు. వేటపాలెం గ్రామంలో రోటరీ క్లబ్ స్థాపనకు కృషి చేసిన గొల్లపూడి సీతారాం ను సత్కరించడం జరిగింది. అలాగే సర్వోదయకాలనిలో ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకోని అక్కడ సుమారు 4లక్షల రూపాయలతో వాటర్ ప్లాంట్ నిర్మించనున్నామన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెంలో మొదటి మహిళా సభ్యత్వం జరిగిందన్నారు. అనంతరం బీద వారికీ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కుటుంబసభ్యులు, అనేక మంది విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



నకరికల్లు ప్రజాపాలన : మండల కేంద్రమైన నకరికల్లులో నేటి యువత ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 64 వర్ధంతి సందర్భంగా పూలమాలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు బొక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద రాజ్యాంగమైన భారత రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు తన స్వశక్తితో కలానికి పదును పెట్టి జ్ఞాన సంపదతో మన రాజ్యాంగం రచన అమోఘమైనది అలాంటి వ్యక్తి మన భూమి మీద పుట్టడం మనం చేసుకున్న పుణ్యం అని అంబేద్కర్ ఆశయాలను లక్ష్యాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని మన తో పాటు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీల ఐక్యవేదిక ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యక్షులు కోటపాటి వీరాంజనేయులు చల్లా శ్రీనివాసరావు చెట్టు బుజ్జి బొక్కా చిన్న గురువు ఆర్ ఎం పి శివ నాగేశ్వరరావు వెంకట రామయ్య తిరుమల మరియు ఎంఐఎం పార్టీ నాయకులు సత్తెనపల్లి నియోజవర్గం కన్వీనర్ షేక్ మౌలాలి షేక్ సుభాని షేక్ జిలాని మురికిపూడి ఇస్సాకు మరియు సిటీ కేబుల్ సుబ్బారెడ్డి జవాజి వెంకటసుబ్బయ్య షేక్ నాగూర్ కాళంగి పూర్ణచంద్రరావు షేక్ అహ్మద్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరలు పెరుగుదల పై తెలుగుదేశం పార్టీ నిరసన




నరసరావుపేట ప్రజాపాలన : నిత్యావసర ధరల పెరుగుదల, గ్యాస్ సిలిండర్ ధరల పెంపుదలను నిరసిస్తూ మహిళలు, తెలుగుదేశం నాయకులు, పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు దానరి ఉదయ్ శ్రీ, రాష్ట అంగన్వాడీ అధ్యక్షురాలు వందనా దేవి కలిసి నిరసన కార్య క్రమం లో పాల్గొన్న నరసరావుపేట నియోజకవర్గ తెదేపా నేత డాక్టర్ చదలవాడ అరవింద బాబు. ఈ సందర్భంగా డా. చదలవాడ మాట్లాడుతూ టాక్స్ లా ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కరోనా కష్టకాలంలో ప్రజలను ఆదుకోకపోగా నిత్యావసర వస్తువులు, గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గం. ఈసారి అధికంగా ఒక్కో సిలిండర్‌పై రూ.50 పెంచి..



పేద, మధ్య తరగతి కుటుంబాలపై పెను భారం మోపాయి. ఇప్పటికే కరోనా దెబ్బకు నిత్యావసర సరుకుల ధరలు చుక్కలనంటుతున్న సమయంలో.. గ్యాస్ సిలిండర్ ధర కూడా పెరగడంతో వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. ఈ రోజు ఎమ్మెల్యేలు, మంత్రులు జగన్ భజన చేస్తున్నారు. అధికార పార్టీలో ఉండి స్థానిక ఎన్నికలు వద్దు అంటూ తీర్మానం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. అధికార పార్టీ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం మూడు రాజధానులు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మహిళా కార్యదర్శి లీలావతి, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్,చెన్నయ్య సైదమ్మ,సైదాబీ,రాజేశ్వరి,శాఖమూరి మారుతి, నాగూర్, భాష, బంగారం, కొరటాల శీను, విష్ణు, పొత్తూరి శీను మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళామణులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి బొందిలి సంఘం అభినందనలు



నరసరావుపేట ప్రజాపాలన : నరసరావుపేట బొందిలి సంఘం అధ్యక్షులు క్షత్రి విజయ్ ప్రతాప్ సింగ్, కార్యదర్శి బొందిలి రామ్ బాలాజీ సింగ్, బాబీ సింగ్, కృష్ణ సింగ్, శివ సింగ్, పందరి బాయి, విశారద బాయి, కమలా బాయి ల ఆధ్వర్యంలో నరసరావుపేట మండలంలోని కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి దేవస్థానం వద్ద బొందిలి సంఘం అన్నదాన సత్రానికి భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం నిర్వ హించారు. .కోటప్పకొండ వద్ద బొందిలి సంఘం సత్రానికి స్థలం కేటాయించి ఆదివారం శంకుస్థాపన చేసిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి బొందిలి సంఘం తరుపున శాలువతొ సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ




సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కోటప్పకొండ దేవస్తానం వద్ద అన్నదాన సత్రం ఏర్పాటు చేసుకువడం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి బి.సి లకు పెద్ద పీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అదే విధంగా కార్పోరేషన్లు ఏర్పాటు చేసి ఆయా సామజిక వర్గాలకు అన్ని రకాలుగా మేలు చేసే సంక్షేమ పధకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్తానం ఈ.ఓ అన్నపురెడ్డి రామకోటిరెడ్డి పార్టి నాయకులు మిట్టపల్లి రమేష్ తో పాటు బొందిలి సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహేంద్ర సింగ్,వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తఃదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ధరలపై ఎమ్మార్వోకు మెమోరాండం అందజేసిన టిడిపి నాయకులు



చల్లపల్లి(ప్రజాపాలన) : ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఇచ్చే నిత్యవసర సరుకులు కందిపప్పు పంచదార రేట్లు పెంచి పేదప్రజలపై భారీగా భారం వేసిన నేపథ్యంలో చల్లపల్లి మండల టిడిపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ ఆఫీస్ దగ్గర నిరసన ప్రదర్శనలు చేశారు అనంతరం డిప్యూటీ ఎమ్మార్వోకు మెమోరాండం అందజేశారు అదేవిధంగా తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులను కౌలురైతులును ఆదుకోవాలని రంగు మారిన మరియు మొలక వచ్చిన ధాన్యంను ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు ద్వారా కొనుగోలు చెయ్యాలి అని కోరారు నష్టపోయిన ప్రతి ఎకరాకు 25,000రూ. నష్టపరిహారం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయం వద్ద జనసేన జై కిసాన్ దీక్ష




జనసేనాపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన "నివర్ తుఫాన్" కారణంగా నష్ట పోయిన రైతాంగానికి తక్షణ సాయంగా ఎకరాకు 10వేల రూపాయలు మరియు పూర్తి సాయంగా 35వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ చేపట్టిన"జనసేన జై కిసాన్ దీక్ష" లో భాగంగా సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో దీక్షా కార్యక్రమం సత్తెనపల్లి తాలూకా సెంటర్ లో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు కోమ్మిశెట్టి. సాంబశివరావు, తవిటి భవన్నారాయణ, తోట నర్సయ్య మరియు సోమిశెట్టి. సుబ్రహ్మణ్యం, రంగిశెట్టి సుమన్, శిరిగిరి. మణికంఠ, నామాల పుష్పలత, తోటశ్రీనివాసరావు, అంచుల అనేశే కుమారు రాజుపాలెం మండల నుంచి కేదారి. రమేష్,జనసైనికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నుంచి నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులు కర్ణ. సైదారావు మరియు పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు, పలువురు పార్టీ ప్రముఖులు సంఘీభావం తెలియజేసారు.

## పిడుగురాళ్లలో ట్రాఫిక్‌కు అంతరాయం!

### ఇబ్బందుల్లో ప్రజలు



పిడుగురాళ్ల, డిసెంబరు 7 ప్రజాపాలన: పట్టణంలోని ప్రధాన రహదారికి మరమ్మతుల నిమిత్తం తారురోడ్డు వేస్తుండగా గత రెండు మూడు రోజుల నుండి పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గుంటూరు – హైదరాబాద్ వెళ్లే వాహనాలు, అద్దంకి–నార్కెట్‌పల్లి వెళ్లే ప్రధాన రహదారి అన్నిటికీ పిడుగురాళ్ల పట్టణం మధ్యలో నుండి వెళ్లవలసిన అవసరం వుంది. పిడుగురాళ్లకు బైపాస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ట్రాఫిక్ సమస్యతో పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కారణంగానే గత ఎన్నికలలో ఒక ఎమ్మెల్యే ఓడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పుకుంటున్నారు. ప్రస్తుతం వున్న శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి కూడా బైపాస్ రోడ్డు పూర్తిచేసి పట్టణంలో ప్రధాన రహదారి బాగుచేయకపోతే టోల్‌ప్లాజా నిలిపివేసి ధర్నా చేస్తామని ప్రకటన కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎట్టకేలకు కాంట్రాక్టర్ దిగివచ్చి రోడ్డు వేయక తప్పలేదు. దీంతో ఉదయం, సాయంత్రం సమయాలలో ట్రాఫిక్ జామ్ ఎక్కువ కావడంతో ప్రయాణీకులు, వాహనదారులు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ ట్రాఫిక్ సమస్య మరో రెండు, మూడు రోజుల పాటు వుంటుందని అధికారులు తెలియజేస్తున్నారు.

## 'యలమంచిలి'కి మాజీ ఎమ్మెల్యే యరపతినేని పరామర్శ



పిడుగురాళ్ల, డిసెంబరు 7 ప్రజాపాలన: రాజ్యసభ సభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరి ఉరఫ్ సుజనా చౌదరి తండ్రి యలమంచిలి జనార్ధనరావు ఇటీవల అనారోగ్య కారణాల వల్ల తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హైదరాబాద్‌లోని సుజనా చౌదరి స్వగృహానికి వెళ్లి సుజనా చౌదరి తండ్రి జనార్ధనరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుజనా చౌదరిని పరామర్శించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సుజనా చౌదరిని పరామర్శించిన వారిలో యరపతినేని శ్రీనివాసరావుతో పాటు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మూర్తి, కంచేటి శివ తదితరులున్నారు.

## సంగం డెయిరి ఆధ్వర్యంలో సరికొత్త ఉత్పత్తులు



ప్రజాపాలన పొన్నూరు : సంగం డెయిరీ ఆధ్వర్యంలో సోమవారం సరికొత్త ఉత్పత్తులు ఆవిష్కరణ జరిగింది. సంగం డెయిరీలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ వీటిని ప్రారంభించి మాట్లాడారు. బ్రెడ్ అనేది సామాన్య ప్రజలందరికి అందుబాటులో ఉన్న సాంప్రదాయక ఆహారము అన్నారు. ముఖ్యంగా ఆసియా దేశాలలోను, ఆస్ట్రేలియా, ఐరోపా అమెరికా దేశాలలోను ప్రధాన ఆహారము బేకరీ ఉత్పత్తుల విక్రయానికి ప్రత్యేకమైన మాల్స్ కూడా ఉంటాయి. బ్రెడ్ను పేదవారి విందు భోజనముగా భావిస్తారు. నేటి ఆధునిక జీవన విధానములో బేకరీ ఉత్పత్తులు రోజువారీ ఆహారము ప్రముఖముగా ఉంటుందన్నారు. మార్కెట్ లో అనేక రకాలు రూపాలతో లభిస్తాయి. సంగం డెయిరీ వారు పదకొండు రకాల బిస్కెట్లను ఇప్పటికే వినియోగదారులకు అందుబాటులో తీసుకు రావడం జరిగింది. సంగం డెయిరి వారు నాణ్యమైన గోదుమపిండి, చక్కెర, యీస్ట్, క్రొవ్వు పదార్ధములను కార్న్ పదార్థాలను వినియోగించి ఎక్కువ పోషక విలువలు కలిగిన బేకరి ఉత్పత్తు లైన మిల్క్ బ్రెడ్, బ్రౌన్ బ్రెడ్, మిల్క్ రాస్క్, వెనిల్లా చాక్లెట్ కేకులను (ఎగ్ లేకుండా) తయారు చేసి వినియోగదారులకి అందు బాటులోకి తీసుకువస్తుందని తెలిపారు. ఇవి చక్కటి వాసన, రుచి రంగుల సమ్మేళనముగా, అధిక శక్తినిచ్చేపోషకాలు, విటమిన్లు శరీర పోషకాలకు అవసర మగు మినరల్స్ మెగ్నిష్యం, ఇనుము, సైలీనియం, బి విటమిన్ పీచు లభిస్తాయి. పీచు పదార్ధము పుష్కలముగా ఉన్నందున జీర్ణ క్రియ బాగుగా జరగటానికి తోడ్పడుతుంది. పిల్లలు ఇష్టముగా తింటారు తద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే శరీరములో కొలస్ట్రాల్ తగ్గించడానికి, జీర్ణ ప్రక్రియ సరిగా జరుగుటకు పిల్లలలో వ్యాధినిరోదక శక్తి పెంచడానికి సంగం చాక్లెట్ ఫ్లేవర్డ్ మిల్క్‌ను వినియోగదారులకు నేటి నుంచి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. సంగం బ్రాండ్ పాల ఉత్పత్తులను అభిమానించి ఆదరిస్తున్న వినియోగదా రులందరు ఈ నూతన నోరూరించే రుచితో లభించే సంగం బేకరీ ఉత్పత్తులను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెయిరీ పాలక వర్గ, అధికారులు సభ్యులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివి: రోటరీ గవర్నర్



వేటపాలెం, (ప్రజాపాలన): నిత్యం సమాజ సేవ కోసం పాటు పడే పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.వి హనుమంతరెడ్డి అన్నారు. కార్తీక సోమవారం పురస్కరించుకొని సోమవారం రామన్నపేట గ్రామ శివారులో వేంచేసియున్న శ్రీ కనక నాగవరపమ్మ దేవస్థానంలో జరిగిన కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కరోనా కష్ట కాలంలో కోవిడ్ వారియర్స్ తో పాటుగా విధులు నిర్వహించారని పేర్కొన్నారు. ఎంతో ధైర్య సహసాలు ప్రదర్శించి ప్రజలు సమాచారాన్ని అందచేయడంలో పాత్రికేయుల నిబద్దత అభినందనీయం అన్నారు. అలాగే ఎప్పటికప్పుడు కోవిడ్ సమాచారాన్ని వారి పత్రికల ద్వారా అందించి విషయాలను ప్రజలకు ప్రజల ముందు ఉంచరన్నారు. రోటరీ క్లబ్ అధ్వర్యంలో కోవిడ్ సమయంలో నిర్వహించిన పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియచేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు పొగడదండ రవికుమార్ మండలంలో వివిధ పత్రికలలో విలేకరులుగా ఉన్న నరసింహారావు, శివారెడ్డి, వీరయ్య, సురేష్, శ్రీను, రాజు, కరీమ్ లను షాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందచేశారు.

## అన్నదాతల భారత్ బంద్‌ను జయప్రదం చేయండి



నందిగామ డిసెంబర్ 7 ప్రజాపాలన : ఈనెల 8వ తేదీన జరగబోవు భారత్ బంద్ జయప్రదం చేయాలని సి పిఎం సిపిఐ కాంగ్రెస్ పార్టీలు ప్రజా సంఘాలు ఈరోజు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. రేపు రైతు సంఘాల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బందును జ యప్రదం చేయాలని ఈరోజు ప్రెస్మీట్ ద్వారా నంది గా మలో ఉన్న ప్రజానీకం అందరికీ వ్యాపారవేత్తలకు ,బ్యాంకులకు, ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యా సం స్థలకు, షాపింగ్ మాల్లు ,ఆయిల్ బంక్, చిరువ్యాపా రులు వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులు అందరూ ఈ భారత్ బంద్ కు సహకరించాలని వామపక్ష పార్టీ లు రైతు సంఘాలు అఖిలపక్ష రైతు సంఘం సమన్వ య కమిటీ అందరికీ విజ్ఞప్తి కోరుతుంది. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న వైసిపి తెలుగుదేశం పార్టీలు కూడా రైతుల పై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా భారత్ బంద్ కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి పిఎం పార్టీ పశ్చిమ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చూండూరు సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వేల్పుల పరమే శ్వరరావు సిపిఎం నందిగామ కార్యదర్శి కే గోపాల్ స య్యద్ కాశం పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద వంటావార్పు



కంచికచర్ల డిసెంబరు 7 ప్రజాపాలన : కంచికచర్ల లో గ్యాస్, నిత్యఅవసరాలు పెరిగిన దానికి నిరసనగా కం చికచర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు ఆధ్వ ర్యంలో కంచికచర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద వంటావార్పు కార్యక్రమం సోమ వారం నిర్వహించారు వంటా వార్పు కార్యక్రమం నిర్వహ ణలో భాగంగా జాతీయ రహదారిపై వంటావార్పు కా ర్యక్రమం నిర్వహించి జాతీయ రహదారిపై నెహ్రూ సెంటర్ నుంచి చెవిటికల్లు సెంటర్ వరకు పెరి గిన ధరల పై ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగు మహి ళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత నందిగామ మా జీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పార్లమెంట్లో మహిళా అధ్యక్షురాలు ఉషారాణి కార్యక్రమంలో పా ల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యాలయంలో వి లేకరులతో వంగలపూడి అనిత మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై గ్యాస్ ధరలు నిత్యావసర ధరలు పెంచి నడ్డి విరుస్తోందని ఇది చేతగాని ప్రభు త్వం ఆమె దుయ్యబట్టారు అధికారంలోనికి రాక ముందు పేద ప్రజలను ఆదుకునే బాధ్యత నాది అని అని ఆనాటి పాదయాత్రలో నేటి ముఖ్యమంత్రి ప్ర గ ల్భాలు పలికారని కానీ నేడు అధికారంలోకి వచ్చి ఈ రోజు ప్రతిదాని పై ధరలు పెంచి ఈ విధంగా గా పేద కుటుంబాల భవిష్యత్తు పై వేటు వేస్తున్నారని ఆమె అన్నారు ఈ విధంగా దోచుకోవడం చేతకాని తనానికి నిదర్శనం అని ఆమె అన్నారు స్థానిక సంస్థల ఎన్ని కలు అంటేనే జగన్ కు భయం పట్టుకుందని ప్రభు త్వానికి గెలిచే దమ్ముంటే జరిగే స్థానిక సంస్థల ఎన్ని కల్లో పాల్గొని ఎన్నికలకు సహకరించాలని ఎన్నికల కమిషన్ కు సహకరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేతకాని దద్దమ్మ ప్రభుత్వమని చేత గాని ప్రభుత్వం గా నిరూపించుకున్న అని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆనాడు పాదయాత్రలో ముద్దు లు పెట్టి నేడు ధరలు పెంచి ప్రజలకు గుద్దుల ముఖ్య మంత్రి అని ఆమె వ్యాఖ్యానించారు అనంతరం జాతీ య రహదారి పక్కన గల రైతుబజారు కిరాణా షాప్ లలో లో వినియోగదారుల తోపాటు ధరలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలోకంచికచర్ల మండ ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు వీరు లపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండ్ర గుంట శ్రీనివాస్,, కంచికచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేమా వెంకట్రావు, మాజీ వైస్ ఎంపీపీ అ ల్లాడి కోటేశ్వరావు, అన్నదాత రామకృష్ణ,వెలగ తిరు పతిరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయి స్ యూనియన్ నూతన కమిటీ




నరసరావుపేట ప్రజాపాలన : భారతీయం మాజ్దూర్ సంఘ్ం అనుబంధ సంస్థ విద్యుత్ శాఖ లో ఉన్న కార్మిక ట్రేడ్ యూనియన్ ఐన ఆంధ్ర రాష్ట్రపవర్ ఎంప్లాయిస్ యూనియన్ జి.445 సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ కమిటీ ఎన్నిక గుంటూరులో బి. యమ్. యస్ కార్యాలయంలోబి. యమ్. యస్ రాష్ట్ర అధ్యక్షులు మన్నవ శ్రావణ కుమార్ ఆంధ్రరాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు సి. రాం గోపాల్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి యస్ గురుబ్రహం ల ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షులు గా ఆర్. బంగారయ్య, ఉపాధ్యక్షులు గా పి. శ్రీనివాస బాబు మరియు యన్ .సింహాచలం కార్యదర్శిగా వి. మోషే రాజు సహ కార్యదర్శి గా జి. సీతారాం ట్రెజరర్‌గా ఆర్. వి. శంకర్ల తో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కమిటీ ని ఎన్నుకున్న సభ్యులు అభినందించారు.

## భారత్ బంద్‌ను జయప్రదం చేయండి



కారంపూడి ప్రజాపాలన : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుల వ్యతిరేక బిల్లును నిరసిస్తూ దేశవ్యాప్తంగా రేపు నిర్వహిస్తున్న భారత బంద్‌ని విజయవంతం చేయాలని ఈ భారత్ బంద్‌కి అన్ని వామపక్షాలు మరియు మిత్రపక్షాలు ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలపాలని మరియు అన్ని ప్రభుత్వ శాఖలు తమ తమ మద్దతుని రైతుల కష్టాలు మరియు రైతులు పడే బాధలను దృష్టిలో ఉంచుకుని అన్ని మిత్ర మరియు వామ పక్ష నేతలందరూ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలపాలని గుంటూరు జిల్లా కారంపూడి భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి షేక్ సైదా. పట్టణ కార్యదర్శి సూరే హనుమంతరావు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు జక్కంపూడి పద్మ. సిఐటియు మండల నాయకుడు జాన్ తదితరు వామపక్షాల నాయకుల వెల్లడించారు.

## గోపిరెడ్డి చారిటీస్ తరపున శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగునికి ట్రై సైకిల్ వితరణ



నరసరావుపేట ప్రజాపాలన : నరసరావుపేట పట్టణానికి చెందిన ఐ. నాగేశ్వరరావు అనే దివ్యాంగుడు నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని ఈ మధ్య 34వ వార్డు నందు నిర్వహించిన పాదయాత్ర నందు సహాయార్థం అభ్యర్థించగా వారు గోపిరెడ్డి చారిటీస్ తరపున బత్తుల విష్ణు వర్ధన్ సహకారంతో నేడు పార్టీ కార్యాలయం నందు దివ్యంగునికి వితరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సహాయార్థం వచ్చే వారికి తప్పకుండా గోపిరెడ్డి చారిటీస్ తరపున ఆదుకుంటామని. ఇప్పటివరకు దాదాపు 51కి పైగా ట్రై సైకిల్ లను గోపిరెడ్డి చారిటీస్ ద్వారా వితరణ చేశామని తెలియజేసారు. తప్పకుండా భవిష్యత్తు లో చారిటీస్ తరపున ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేపడతామని తెలియజేసారు.

## ఉత్తమ పరిశుభ్రత గ్రామంగా చెన్నాయపాలెం



పిడుగురాళ్ల, డిసెంబరు 7 ప్రజాపాలన: గుంటూరులో నిర్వహించిన వ్యర్థాలపై యుద్ధం కార్యక్రమంలో భాగంగా మనం–మనపరిశుభ్రత కింద మండలంలోని చెన్నాయపాలెం గ్రామంను ఉత్తమ పరిశుభ్రత గ్రామంగా ఎంపికైనందున గ్రామ కార్యదర్శి బి వెంకటేశ్వర్లు ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్‌కుమార్ అవార్డును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి వెంకటేశ్వర్లును ఎంపిడిఓ కాశయ్య, ఇఓపిఆర్‌డి శంకరరావు, ఇతర పంచాయతీ కార్యదర్శులు అభినందనలు తెలియజేశారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**మంగళవారం 08, డిసెంబర్ 2020**


## మనోభావాలు దెబ్బతింటున్నాయి?

కౌన్ బనేగా కరోడ్‌పతి (కెబిసి) బహుశా బాగా విజయవంతమయ్యే టీవీ ప్రసార కార్యక్రమాలలో ఒకటి. ఈ నెలలో శుక్రవారం నాడు ప్రసారమైన ఒక ప్రత్యేక ఎపిసోడ్ 'కర్మ వీర్'లో కెబిసి నిర్వాహకుడు అమితాబ్ బచ్చన్ ఒక పోటీదారుడిని, "డా॥ బి.ఆర్. అంబేద్కర్ తగులబెట్టిన పుస్తకం ఏది?" అని అడిగారు. కెబిసి లో అడిగే ప్రతీ ప్రశ్న చదువుకొనే విధంగా స్క్రీన్ పైన కనపడుతుంది. ఆయన అడిగిన ప్రశ్నకు సరైన సమాధానం "మను స్మృతి". ఆ కార్యక్రమానికి అతిథిగా బెజవాడ విల్సన్ కూడా హాజరయ్యారు. విల్సన్ దేశంలోని ప్రముఖ కుల వ్యతిరేక కార్యకర్త. మానవ మలమూత్రాలను చేతులతో ఎత్తి వేసే సఫాయి పని వ్యతిరేక కార్యకర్త. ప్రేక్షకులలో ఒక వర్గానికి చెందినవారు ఆ ప్రశ్నకు తీవ్రంగా స్పందించారు. ఆ ప్రశ్న, హిందూ మతాన్ని అవమానించడంగా భావించి, కోపోద్రిక్తులయ్యారు. అది వారి మనోభావాలను గాయపర్చిందని, దానిలో హిందూ సమాజాన్ని విభజించే ప్రయత్నం కనిపించిందని అన్నారు. 'హిందూ వ్యతిరేకి కానటువంటి అంబేద్కర్‌ను హిందూ వ్యతిరేకిగా చూపించారు...' అని వారి ఆగ్రహాన్ని ఒక ట్వీట్ ద్వారా వ్యక్తం చేశారు. 'మనుస్మృతి'లో స్పష్టంగా వివరించిన కుల వ్యవస్థ యొక్క భయంకరమైన స్వభావం పైన, ఆ ప్రశ్న దృష్టి మరల్చినట్లు భావించిన కొందరు ప్రేక్షకులు అభినందించారు. అయినప్పటికీ, కార్యక్రమ నిర్వాహకునికి, "హిందువుల మనోభావాలను గాయపరచాలని" ఉద్దేశపూర్వకంగా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారని భావించి కార్యనిర్వాహక అధికారులకు వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆధిపత్య హిందూ జాతీయవాదులు ఒకవైపు అంబేద్కర్‌ను కీర్తిస్తూనే, మరొకవైపు దళితుల సమాన హక్కుల సాధన కోసం ఆయనకున్న ఆలోచనలను, ఆయన పోరాటాలను అణగ దొక్కాలని కోరుకుంటారు. అందుకే ఆర్ఎస్ఎస్, దాని అనుచరులు అంబేద్కర్ వార్షికోత్సవ సంబరాలను ఆనందంగా జరుపుకోవడం మనం చూస్తున్నాం. అలాంటి ఒక కార్యక్రమానికి 2016లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యారు. దానిలో తనను తాను గొప్ప 'అంబేద్కర్ భక్తునిగా' వర్ణించుకున్నారు. అంతే కాకుండా అంబేద్కర్‌ను, అమెరికన్ పౌర హక్కుల కార్యకర్త మార్టిన్ కింగ్ జూనియర్‌తో పోల్చారు. అయితే, మార్టిన్ లూథర్ కింగ్, ఆ కాలంలో నోబెల్ బహుమతి పొందిన అతి పిన్న వయస్కుడు (అప్పటికి ఆయన 35 ఏళ్ళ యువకుడే). కాగా, దశాబ్దాల తరబడి అమానవీయంగా చేతులతో మానవ మలమూత్రాలను ఎత్తివేయించే పనికి వ్యతిరేకంగా బెజవాడ విల్సన్ కృషి చేస్తున్నారు. 'కర్మ యోగి మోడీ' పుస్తకానికి రాసిన ముందు మాటలో...చేతులతో చేసే పాకీ పనిని ఒక "ఆధ్యాత్మిక" అనుభవంగా కీర్తించారు మోడీ. అంటే, ఎవరి మనోభావాలు వాస్తవంగా దెబ్బ తింటున్నాయి? ఒక వాస్తవ చారిత్రక సంఘటన అయిన, 'మనుస్మృతి దహనం' వలన తమ మనోభావాలు దెబ్బ తిన్నాయని చెప్తున్న వారు...మహమ్మద్ ప్రవక్తను అమర్యాదగా చూపించే కార్టూన్ల విషయానికి వచ్చేసరికి తమ భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను తీవ్ర స్వరంతో సమర్థించుకుంటారు. ఘోరం ఏమంటే, కార్టూన్లు తమ మనోభావాలను గాయపరిచాయనే కారణంతో మూఢభక్తులు కొందరు ఫ్రాన్స్‌లో నలుగురిని హత్య చేశారు. అంబేద్కర్ ఒక గొప్ప మేధావి. భారతదేశంలో అత్యంత శక్తివంతమైన కుల వ్యతిరేక, అంటరానితనం వ్యతిరేక ఉద్యమాలలో ఒక దానికి ఆయన నాయకత్వం వహించారు. హిందూ ఆచారాలను విమర్శించాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు, ఇతరులకు కోపం వచ్చినప్పటికీ, ఆయన నిష్కర్షగా మాట్లాడేవారు. ఆయన అవగాహనలో, హిందూ మతం అనేది బ్రాహ్మణవాద మతం. పదిహేనవ శతాబ్దపు కవి కబీర్‌ను తన గురువుగా పరిగణించారు. భక్తి, సాంప్రదాయాల పట్ల ఉండే ప్రేమ, స్నేహపూర్వక సంబంధాలను సమర్థించారు. కానీ హిందూ మతంలో ఉన్న అనేక భావాలలో...ఆధిపత్య ధోరణి వున్నది బ్రాహ్మణవాదానికేనన్న అంబేద్కర్ అభిప్రాయం మనకు ఆయన జీవితం నుండి, రచనల నుండి అర్థమవుతుంది. అందుకే ఆయన "హిందూ మతాన్ని బ్రాహ్మణవాద మతం" అని నమ్మారు. 'మనుస్మృతి'లో కేంద్రీకరించబడిన బ్రాహ్మణవాద విలువల వ్యక్తీకరణను అంబేద్కర్ గమనించారు. అందుకే, అందరూ ఉపయోగించే తాగునీటి బావులలో దళితులు కూడా నీరు ప్రవేశించే హక్కుల కోసం పోరాటం చేశారు.హిందువులలో ఒక వర్గానికి చెందినవారు పవిత్రంగా భావించే ఆ పుస్తకాన్ని తగులబెట్టే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈరోజుల్లో 'మనుస్మృతి'ని చదివి, అనుసరించే వారు ఎవరు? అని మీరు ఆశ్చర్యంగా అడగవచ్చు. అనేకమంది భారతీయులకు సంస్కృత రచనలు అందుబాటులో వుండకపోవచ్చు. అయినప్పటికీ ఆ రచనలు భారతీయ విలువల వ్యవస్థ పైన, హిందువుల లోని కొన్ని పెద్ద సెక్షన్ల పైన ప్రభావం చూపుతాయి. జర్నలిస్టు అక్షయ ముకుల్ తన 'గీత ప్రెస్ మేకింగ్ ఆఫ్ ఇండియా' పుస్తకంలో హిందువుల మనసులపై ప్రచురణ సంస్థ ఎంత ప్రభావం చూపిందో వివరించారు. గీత ప్రచురణ సంస్థ స్టోరుకు వెళ్తే, తక్కువ ఖరీదులో అచ్చయిన పుస్తకాలు, పెద్ద సంఖ్యలో దర్శనమిస్తాయి. ప్రజలకు అవి మనువు విలువలను ఏ విధంగా స్పష్టంగా తెలియజేస్తాయో వివరిస్తాయి. హిందూ మహిళల విధులపై...సాధారణ ప్రజల భాషలో ప్రచురితమైన అలాంటి ఒక రచన మనుస్మృతి వివరణ తప్పు వేరే ఏదీ కాదు. ఇంకా అవాక్కయ్యే విషయం ఏమిటంటే, ఈ పుస్తకాన్ని ఐదు రూపాయల ధరతో, కొన్ని లక్షల కాపీలు అచ్చు వేశారు. అంబేద్కర్ 'హిందూ వ్యతిరేకి' కాదని కొందరు వాదించవచ్చు. కానీ ఈ విషయంలో స్వయంగా ఆయన మాటలు, ఇంతకు ముందు మనకు తెలియని ఆసక్తికరమైన విషయాలను తెలియజేస్తాయి. తాను హిందువుగా పుట్టినప్పటికీ, హిందువుగా మరణించనని వాగ్దానం చేసి, దానిని నిలబెట్టుకున్నారు. నేటి పాలక పార్టీ లక్ష్యమైన హిందూ రాజ్య స్థాపన మీద కూడా ఆయనకు అవే అభిప్రాయాలు ఉన్నాయి. దేశ విభజనపై ఆయన చేసిన రచనలో "ఒకవేళ హిందూ రాజ్య స్థాపనే నిజమైతే, ఈ దేశానికి అది పెద్ద విపత్తు కావడంలో ఎటువంటి సందేహం లేదు. హిందువులు ఏమనుకున్నా ఉపయోగమేం లేదు. హిందూ మతం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వానికి ఒక పెద్ద ప్రమాదం. ఆ కారణంగా హిందూ మతానికి ప్రజాస్వామ్యంతో పొసగదు. ఏ విధంగానైనా హిందూ రాజ్యాన్ని అడ్డుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు. అలాంటి సూత్రీకరణలు వున్నప్పటికీ, బిజెపి రాజకీయ వ్యూహంలో అంబేద్కర్‌ను కీర్తిస్తూనే, ఆయన ఆలోచనలను బలహీనపర్చి, సామాజికంగా ఆయన చర్యలపై పోరాటం చేయడానికి కొన్ని గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఉదాహరణకు, అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారు. కానీ హిందూత్వ శిబిరానికి, వారికి సంతృప్తినిచ్చే వ్యవస్థతో రాజ్యాంగాన్ని భర్తీ చేయాలని ఉంది. క్షేత్ర స్థాయిలో దళితులలో ప్రభావం చూపేందుకు వారు బహుముఖ వ్యూహాలను అవలంబిస్తున్నారు. అంబేద్కర్ "కుల నిర్మూలనకు" పిలుపు నిస్తే...ఆర్ఎస్ఎస్ ఆ పిలుపుకు వ్యతిరేకంగా, హిందూ సమాజానికి కుల వ్యవస్థే బలం, అన్ని కులాలు సమానమే, కానీ అవి పోషించే పాత్రలు భిన్నమైనవిగా నిర్ణయం చేశారనే సందేశాన్ని ప్రచారం చేసే "సామాజిక్ సమరస్త మంచ్"ను స్థాపించింది. దళితులను హిందూత్వలో భాగం చేసేందుకు, హిందూ జాతీయవాద రాజకీయాలలో వారిని పదాతి దళం (ఫూట్ సోల్జర్స్)గా సిద్ధం చేసేందుకు, వారి రాజకీయ విశ్వాసాలకు అనుగుణమైన "సామాజిక మార్పు" కోసం ఒక ప్రయత్నం జరుగుతోంది. కొందరు దళిత నాయకులు అధికారానికి ఆకర్షితులై హిందూత్వలో భాగం అయ్యేందుకు ఉత్సుకత చూపుతున్నారు. ఈ విషయాన్ని, ఇటీవల కాలంలో, తనను తాను "మోడీకి హనుమంతుడినని" ప్రకటించుకున్న లోక్ జనశక్తి పార్టీ నాయకుడు, పార్లమెంట్ సభ్యుడు చిరాగ్ పాశ్వాన్ బాగా వ్యక్తీకరించారు. అంబేద్కర్ భావజాలం, సామాజిక పోరాటాలకు అనుగుణంగా...దళిత నాయకులలో ఒక వర్గానికి చెందినవారు, సామాజిక కార్యకర్తలు...దళితుల గౌరవం, దళితుల సామాజిక సమానత్వం కోసం కృషి చేస్తున్నారు. అలాంటి నాయకులు చాలా తక్కువగా ఉండడం, వారి ప్రయత్నాలను బలహీన పర్చడం ప్రధానమైన అడ్డంకిగా మారింది. సామాజిక న్యాయం, బాబా సాహెబ్ కలలను నిజం చేసే దిశగా కదం తొక్కడానికి ముందు అధిగమించాల్సిన సవాళ్ళు అనేకం వారి ముందున్నాయి. ఆయన మనుస్మృతిని తగులబెట్టడానికి దారితీసిన కారణమదే.

## బాబ్రీ కూల్చివేత ప్రతిఘాత దాడి

పైపైన పరిశీలన జరిపేవారికి బాబ్రీ మసీదు ఉదంతం అక్కడ రామాలయ నిర్మాణంతో పూర్తయినట్టే. కానీ, బాబ్రీ మసీదును ఎందుకు కూల్చారు? అది కూడా డిసెంబర్ 6నే ఎందుకు కూల్చారు? అన్న విషయాలు వారికి పట్టవు. వారికే కాదు దురదృష్టవశాత్తు కమ్యూనిస్టులకు మినహాయించి మరే బూర్జువా పార్టీలకు కూడా పెద్దగా పట్టకపోవడం తీవ్రమైన విషయమే. అందువలన ఈ విషయాలపై లోతైన అవగాహన సాధారణ ప్రజలకు ముఖ్యంగా లౌకికవాదులకు, సామాజిక ఉద్యమాలలో పనిచేస్తున్న యువతీ యువకులకు తెలియచెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హిందూత్వ సిద్ధాంతం 1923లో పుట్టింది. 1925లో పుట్టిన ఆర్ఎస్ఎస్ క్రమంగా ఈ సిద్ధాంతాన్ని నెత్తికెక్కించుకుంది. నిజానికి హిందూత్వ సిద్ధాంతానికి ఇద్దరు శత్రువులు లేదా రెండు అవరోధాలు అది పుట్టినప్పటి నుంచీ ఉన్నాయి. 1. లౌకికతత్వం. 2. సామాజిక న్యాయం. ఈ రెండింటినీ మట్టుబెడితేనే హిందూత్వం పూర్తి స్థాయిలో బలపడుతుంది. భారతదేశ చరిత్రను అనాదిగా పరిశీలించిన చరిత్ర కారులందరూ చాలా స్పష్టంగా హిందూమతతత్వం అనేది బౌద్ధాన్ని నాశనం చేయడం నుంచి ప్రారంభమై ఒక సామాజిక ప్రతిఘాత విప్లవం లాగా సాగుతూ వస్తున్నదని చెప్పారు. ప్రముఖ చరిత్రకారిణి రొమల్లాథాపర్ నేడు ముస్లిం, క్రైస్తవ మతస్థుల మీద ఆర్ఎస్ఎస్ సంఫ్?పరివార్ శక్తుల దాడి స్వభావాన్ని వివరిస్తూ హిందూమతం అభివృద్ధిలో ఒక కీలకమైన అంశం తన శత్రువును, వారు హేతువాదులు కావచ్చు, నాస్తికవాదులు కావచ్చు, అగ్రకుల ఆధిపత్యాన్ని ధిక్కరించేవారు కావచ్చు, లేదా నిమ్నజాతుల అభ్యున్నతికై పోరాడినవారు కావచ్చు, లేదా వేదాంగాల్ని తెగనాడినవారు కావచ్చు... వీరందరినీ రాక్షసులు, అసురులు, మ్లేచ్ఛులు, ఛండాలులు వంటి పదాలతో అణచివేయటానికి పురాణేతిహాసాలను వాడుకున్నారు. ఇప్పుడు ఆ కోవలోకి ముస్లిం, క్రైస్తవులను ప్రతిష్టించడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నారని చెప్పడం జరిగింది. దీన్ని బట్టి మైనారిటీ మతాలు శూద్ర, అతిశూద్ర లేక అస్పృశ్యులుగా చెప్పబడే దళితులు, గిరిజనులు వీరందరినీ అట్టడుగు స్థాయిలో ఉంచటం అన్నది అనాదిగానే వస్తున్న ఓ బలమైన ప్రయత్నంగా కొనసాగింది. ఈ స్పృహతో చూసినప్పుడు బాబ్రీమసీదు కూల్చివేత కేవలం ముస్లింలకు వ్యతిరేకమైనదిగానే చూడటానికి వీలులేదు. ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త గెయిల్ ఓంబెట్ "బాబ్రీమసీదు కూల్చివేత దళితులు, ఆదివాసీలు, మహిళలు, బహుజనులు, శ్రమించే కులాలు, వర్గాలు ఎవరినైతే వర్ణాశ్రమధర్మం (కులవ్యవస్థ) నీచులుగా చూస్తుందో వారందరిమీద ప్రకటించిన యుద్ధంగా చూడాలి" అని సరిగానే పేర్కొన్నారు. భారతదేశానికి స్వతంత్ర్యం వచ్చిన నాలుగు నెలల్లోనే హిందూత్వ శక్తుల ప్రతిరూపమైన ఆర్ఎస్ఎస్ లేక హిందూ మహాసభల కార్యకర్త నాథూరాం గాడ్సే గాంధీ మహాత్ముని కాల్చి చంపాడు. అతని మరణ వాంగ్మూలంలో ప్రకటించినట్టు లౌకిక మార్గాన్నెంచుకున్న స్వతంత్ర్య భారత దేశానికి గాంధీజీ హత్య హిందూత్వ శక్తుల తొలిహెచ్చరిక. 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదు కూల్చివేయడం రెండో హెచ్చరిక. ఈ రెండు దుర్ఘటనలు హిందూత్వ శక్తుల వల్లనే జరిగాయి. 1948లో గాంధీజీని హత్య చేసినప్పుడు ఆర్ఎస్ఎస్ లేదా హిందూత్వ శక్తులకు నామమాత్రమైన బలమే ఉంది. అందుకనే వారు గాంధీజీని కుట్రపూరితంగా హత్యచేశారు. అయితే ఈ చర్యను నాడు యావత్ భారతదేశం అసహ్యించికుంది. బతికి బట్టకట్టడానికి 30ఏండ్లు పట్టింది. కానీ 1980 నుంచి హిందూత్వ శక్తులు దాదాపు దశాబ్దం పాటు బాబ్రీమసీదు కూల్చివేతను ఏకైక ఎజెండాగా పెట్టుకుని అల్లకల్లోలాలు సృష్టించి చివరకు 1992 డిసెంబర్ 6న కూల్చారు. 1948కి, 1992కి తేడా ఏమంటే బాబ్రీమసీదు కూల్చిన అనంతరం నుంచి హిందూత్వశక్తులు క్రమ క్రమంగా బలపడటం జరిగింది. ఈ సందర్భంగానే ఈ పరిణామాలకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన కారణాలను గమనించాలి. 1980-1990 మధ్య మండల్ కమిషన్ సిఫార్సులపై తీవ్రమైన చర్చ జరిగింది. ఉలిక్కిపడిన హిందూత్వశక్తులు తమ మతోన్మాద దాడిని వివిధ రూపాల్లో పెంచాయి. దళిత బహుజనుల చైతన్యం పెరగటం, కులపీడనపైన, వివక్షపైన ఒక్కమాటలో చెప్పాలంటే అగ్రకుల ఆధిపత్యంపై పోరుకు పెద్ద భూమిక ఏర్పడ్డ కాలమది. "మండల్ఫ్ కమండల్", రామరాజ్యంఫ్ బలి (చక్రవర్తి) రాజ్యం" వంటి నినాదాలు, చర్చలు ఆ కాలంలో పెద్ద ఎత్తున ముందుకొచ్చాయి. సాంఘికంగా అణగారిన తరగతులు, మైనారిటీల మధ్య వివిధ రూపాల్లో ఐక్యత ఆ కాలంలో పెరిగింది. అదే సందర్భంలో స్వాతంత్ర్యం నాటి నుంచి ఏకఛత్రాధిపత్యం సాగించిన కాంగ్రెస్‌పార్టీ అనేక రాష్ట్రాలలో ఓడిపోవటం, కేంద్రంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వంపైన తీవ్రమైన అసంతృప్తి ప్రజల్లో పెరగడం గమనించిన పాలకవర్గాల్లోని అత్యధికమంది కేంద్ర స్థాయిలో ప్రత్యామ్నాయ రాజకీయ పరిణామాలవైపు ఆలోచనలు సాగించడం అనువుగా తీసుకుని భారత రాజకీయాలను పచ్చి మితవాదం వైపు మార్చడానికే హిందూత్వ శక్తులు బాబ్రీమసీదును కూల్చివేయటం జరిగింది. ఈ 30ఏండ్లుగా ఈ ప్రక్రియ క్రమంగా ఊపందుకుని దేశ రాజకీయాలు పూర్తి స్థాయిలో మితవాదంవైపు మరలటం, ఈ క్రమంలో ఉదారవాద ప్రజాస్వామ్యం చేతులెత్తేయటం, తదనుగుణంగా బలమైన మిధ్యేవాద పార్టీలు, బూర్జువా లౌకిక పార్టీలు బలహీనపడటమో లేక బీజేపీ పంచన చేరటమో జరుగుతున్నది. హిందూత్వశక్తుల బాబ్రీమసీదు కూల్చివేత అకస్మాత్తుగా జరిగిన ఘటన కాదు. తాజాగా సుప్రీంకోర్టు కూడా ఆ పద్ధతిలోనే మాట్లాడటం బాధాకరమైన విషయం. వాస్తవానికి బాబ్రీమసీదును కూలుస్తామని నాటి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కళ్యాణ్‌సింగ్ వంటివారు స్పష్టంగానే ప్రకటిస్తూ వచ్చారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన కూల్చివేత యదేచ్ఛగా 10 గంటలపాటు సాగింది. అందుకు సంబంధించిన అనేక వీడియోలు సీబీఐ గతంలోనే కోర్టుకు అందించింది. శ్రీకృష్ణ కమిషన్ వంటి అనేక కమిషన్లు ఈ దుర్మార్గమైన చర్యను తూర్పారబట్టాయి. అందువలన డిసెంబర్ 6న కూల్చివేత అనేది కాకతాళీయం కాదు. దాని వెనుక హిందూత్వశక్తుల స్పష్టమైన అవగాహన ఉంది. హిందూమతతత్వానికి, దానికి మూలస్తంభమైన కుల వ్యవస్థ, కులాధిపత్యం, కుల వివక్ష వంటి వాటికి వ్యతిరేకంగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి డిసెంబర్ 6. 1990లోనే ఆర్ఎస్ఎస్ తన క్రింది స్థాయి అధినేతలకు, ప్రచారకులకు పంపిన రహస్య సర్క్యులర్ నెం.411 చదివితే వీరి అసలు కుట్ర అర్థమవుతుంది. ఆ సర్క్యులర్‌లోని కొన్ని ముఖ్యమైన అంశాలు. అందులోని 2వ అంశం షెడ్యూలు కులాలు, వెనుకబడిన తరగతుల నుంచి పార్టీలోకి రిక్రూట్ చేసుకుని వారి ద్వారానే అంబేద్కరైట్‌లు, ముస్లింల మీద పోరాటం నడపాలి. 5వ అంశం, వైద్యులు, పార్మశిస్టులకు హిందూత్వ సిద్ధాంతాన్ని బోధించి వారి సహాయంతో ఎస్సీ, ఎస్టీ, ముస్లింలకు కాలం చెల్లిన మందులు అందించాలి. 10వ అంశం, షెడ్యూల్డ్ కులాలు, తెగల విద్యార్థులు మనకి అనుకూలంగా రాయబడిన చరిత్ర పుస్తకాలను చదివేలా చూడాలి. 15వ అంశం హిందువులు, బ్రాహ్మణులకు వ్యతిరేకంగా రాయబడిన సాహిత్యాన్ని ధ్వంసం చేయాలి.. 20వ అంశం సమానత్వం బోధించే కమ్యూనిస్టులు, అలాగే అంబేద్కరైట్‌లు, ఇస్లాంబోధకులు, క్రిస్టియన్ మిషనరీస్‌లపై భౌతికదాడులు ప్రారంభించాలి. 16వ అంశం, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు ఎట్టి పరిస్థితుల్లో నింపరాదు. ప్రమోషన్‌లలో వారికి అవకాశాలు నిరాకరింపబడాలి. అందుకు వారి సర్వీసు రికార్డులను తప్పుడు రిపోర్టులతో నాశనం చేయాలి. (బిశ్వాస్, శ్యాంచండ్‌లు రాసిన పుస్తకాలు నుంచి). దీన్నిబట్టి 1990 నాటికే బాబ్రీ మసీదు కూల్చివేత మాటున ప్రజాతంత్ర ఉద్యమ పురోగతిని ప్రత్యేకించి అణగారిన తరగతుల ఆకాంక్షలను, వాటి కోసం రూపుదిద్దుకుంటున్న ఉద్యమాలను వెనక్కి కొట్టటమనే కుట్ర దాగి ఉందనేది స్పష్టమవుతుంది. ఈ పరిస్థితుల్లో బాబ్రీమసీదు కూల్చివేయబడి మూడు దశాబ్దాలు దాటింది. సరైన గుణపాఠాలు తీసుకోనిదే హిందూత్వశక్తుల పాశవిక దాడులను, వారి పురోగమనాన్ని నిలవరించటం సాధ్యం కాదు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తొలిదశాబ్దాలలో లౌకికవాదం కోసం, సామాజిక న్యాయం కోసం ప్రజలందరూ దాదాపుగా ఐక్యంగా ఉన్న పరిస్థితులు ఈరోజు లేవు. ప్రధాన కారణం ఉదారవాద ప్రజాస్వామ్య పార్టీలు, లౌకిక బూర్జువా పార్టీలు భారత చరిత్ర గమనంలోనే ఇమిడివున్న మతతత్వ ప్రమాదాన్ని అర్థం చేసుకోకపోవడం. తీరా మతోన్మాద ప్రమాదం ముంచుకొచ్చే సరికి లౌకికవాదాన్నే పక్కనబెట్టి మతోన్మాద పోకడలు పుణికిపుచ్చుకోవడం. ఈ పరిస్థితులలో నిజమైన లౌకికతత్వానికి కట్టుబడి, కులవ్యవస్థను సమూలంగా నిర్మూలించడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందనే సైద్ధాంతిక స్పష్టతతో పోరాడుతున్న కమ్యూనిస్టులే హిందూత్వశక్తులను శాశ్వతంగా మట్టుబెట్టడంలో కీలకపాత్ర నిర్వహించగలుగుతారు. అందుకు కమ్యూనిస్టులపై వామపక్ష పార్టీలను, ఇతర ప్రజాతంత్ర లౌకిక పార్టీలను, సామాజిక సంఘాలను, మైనార్టీ సంఘాలను, వ్యక్తులను దేశవ్యాప్తంగా ఐక్యం చేసి నడిపించాల్సిన చారిత్రక బాధ్యత ఉంది. నయా ఉదారవాదం అనేది కేవలం ఆర్థిక రంగంలో మాత్రమే కాక, సామాజిక, సాంస్కృతిక రంగాలన్నింటా వ్యాప్తిచెందిన బూర్జువా వర్గ దృక్పథం. నయా ఉదారవాద భావాల ద్వారా వ్యక్తమవుతున్న బూర్జువా భావజాలాన్ని నిరంతరం ప్రతిఘటించవలసిన అవసరం ఉన్నది. సమాజంలో పాదుకుంటున్న హిందూత్వ పెడధోరణికీ, ఇతర మతోన్మాద రూపాలకూ వ్యతిరేకంగా సైద్ధాంతిక పోరాటం సాగించవలసిన అవసరం కూడా ఉన్నది. సామాజిక, సాంస్కృతిక రంగాలలో సైతం ఈ పోరాటాన్ని సాగించాలి. కుల దురవగాహనలను, ప్రాంతీయ దురహంకారాలను, వేర్పాటువాదాన్నీ పెంచి పోషిస్తున్న సంకుచిత అస్థిత్వ విధానాలకు, ఒంటెత్తువాద సిద్ధాంతానికి వ్యతిరేకంగా కూడా పోరాటాన్ని నిర్వహించాలి.

## స్ఫూర్తిని నింపుతున్న రైతు పోరాటాలు

భారత రైతాంగం పోరాటాన్ని చూస్తుంటే... ప్రభుత్వాల నయవంచక పాలనపై గుండెల్లో ఎన్ని అగ్ని గుండాలు చెలరేగితే ఇంత భీకర యుద్ధానికి పూనుకున్నారు. మౌనంగా నేలతల్లికి రెక్కలనిచ్చి ప్రణమిల్లే రైతు... తరతరాలుగా ఈ దేశ ప్రజల కడుపు నింపేందుకు నిత్యం రెక్కలు ముక్కలు చేసుకునే కృషీవలుడు... భూమితల్లిని నమ్ముకుని శ్రమ ఫలాలను అమ్ముకొన్నప్పుడల్లా మోసపు శరాలకు రక్తమోడుతూనే ఉన్నాడు. వ్యాపార డేగల రెక్కల చప్పుళ్ళ కింద ఉరిపోసల్ని పేనుతూనే ఉన్నాడు. ఇప్పుడు కార్పొరేట్‌లకు, ప్రపంచ బహుళజాతి కంపెనీల లాభాల దాహపు కోరలకు, ఇక్కడి రైతు బతుకుల్ని ఆహారంగా వేసే పనిని ప్రభుత్వమే తన స్వహస్తాలతో చేయబూనుకోవటం, అందు కనువైన చట్టాలను మందబలంతో తీసుకురావడం రైతును చావోరేవో తేల్చుకునేలా చేస్తున్నది. అందుకే ఢిల్లీపై పైర్లు తిరగబడుతున్నారు. నాగళ్ళు లాంగ్ మార్చ్‌లు చేస్తున్నారు. నడుముకు చుట్టిన కొంగులు నగరాన్ని ముంచెత్తుతున్నారు. కొడవళ్ళు నోళ్ళు తెరచి నినదిస్తున్నారు. పొలాలు పార్లమెంటుపై నిప్పులు చెరుగుతున్నారు. ఇప్పుడీ రైతు పోరాటానికి అగ్రభాగాన నిలిచినవారు ఈ దేశానికి అత్యధిక వ్యవసాయోత్పత్తులు అందిస్తున్న పంజాబ్, హర్యానా రైతులు. అంతే కాదు ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలలోని రైతువ్యతిరేక సారాన్ని అవగాహన చేసుకుని, రాబోయే ప్రమాదాన్ని పసిగట్టి చైతన్యయుతంగా తమ పాదాలను కదనం వైపునకు దృఢ చిత్తంతో నడిపిస్తున్న వాళ్ళూ వాళ్ళే. ఇంతకు ముందు మహారాష్ట్ర కర్షకులూ మహోద్యమాన్ని నిర్వహించారు. ఇప్పుడు ఈ భగత్‌సింగ్ వారసులు వీరోచిత పోరాటాలకు బాటలు తీస్తున్నారు. ఈ పోరాటం ఏదో కాసింత రాయితీకోసమో, రుణమాఫీ కోసమో, చిన్న చిన్న వెసులుబాట్ల కోసమో చేస్తున్నది కాదు. ఇది అసలైన దోపిడీపై ఎత్తిన పిడికిలి. కార్పొరేట్ల మోసపూరిత చౌరబాట్లపై కన్నెర్ర. ఇది బడాబాబుల కొమ్ముకాసే ప్రభుత్వంపై ఎత్తిన ధిక్కారగొంతుక. సామాన్యుల అసామాన్య సమర నినాద భేరి. ఇది మతోన్మాద నీడన చెలరేగిన దోపిడీపై తిరుగుబాటు గర్జన. అవును ఇది నిజంగానే భగత్‌సింగ్ వారసత్వం. పూర్తి శ్రమశక్తితో జీవన పోరాటం చేస్తున్న గ్రామీణ భారతావని చైతన్యానికి మచ్చుతునక. ఇదే ఈ దేశపు దిశను నిర్దేశించే మార్గం. ఈ స్ఫూర్తిని, చైతన్యాన్ని శ్రామిక శక్తులు కొనసాగించిన నాడే దేశ భవిష్యత్తుకు నిజమైన వెలుగుదారులు పడతాయి. ఎవరినడిగి తెచ్చారు ఈ నల్లచట్టాలు? రాష్ట్రాలను అడిగారా? రైతులను విచారించారా! వ్యవసాయ రంగ నిపుణుడు స్వామినాథన్ చేసిన సిఫార్సులు ఇవేనా? ఏమైనవి అవన్నీ! మధ్య దళారీ వ్యవస్థను నిర్మూలించి రైతులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఇస్తామనే ముసుగు కింద అంబానీ, ఆదానీ లాంటి తమ యజమానుల కార్పొరేట్ దళారీ విధానానికి చట్టబద్ధత కల్పించడమే కదా ఇది..? ఎంత దుర్మార్గమైన చర్య ఇది! అసలే సంక్షోభంలో ఉన్న వ్యవసాయరంగాన్ని కాంట్రాక్టు ఫార్మింగ్ పేరిట కార్పొరేట్ షార్కు చేపలకు అప్పజెప్పి రైతుల చేతికి చిప్పలనిచ్చే చట్టాలు రైతులకే మేలు చేస్తాయని బుకాయిస్తూ అసత్య అబద్ధ ప్రచారాలకు ప్రభుత్వం పూనుకోవడం వికృత దమనకాండ.

ఇక అధికార పెద్దల కుట్రపూరిత విష ప్రచారమేమంటే, ఆందోళనలో పాల్గొంటున్న పచ్చని రైతు సోదరులను ఖలిస్తాన్ ఉగ్రవాదులని, దేశద్రోహులని నోరుపారేసు కోవడం. శత్రువులుగా చూడటం. మన నోట్లోకి అన్నం ముద్దను అందిస్తున్న వాళ్ళకు ఈ దేశభక్తులు ఇస్తున్న బిరుదులు ఇవి. ఇప్పుడు పోరాడుతున్న రైతులపై మాత్రమే చేస్తున్న తప్పుడు ఆరోపణలు మాత్రమే కాదు, ఇంతకు ముందు వీరి ద్వేషాలపై గొంతెత్తి ప్రశ్నించిన విద్యార్థులను, మేధావులను, రచయితలను, కళాకారులను, ఉద్యమకారు లను, ప్రజాస్వామిక భావకులను ఈ విధంగానే దేశద్రోహుల ముద్రవేసి నిర్బంధాలకు గురిచేస్తున్న నియంతృత్వ విధానం వీరిది. ప్రజాతంత్ర హక్కులపై పౌరస్వేచ్ఛపై, స్వాంత్ర్యాలపై, విధ్వంసక దాడి చేయడం వీళ్ళ లక్షణం. రైతులపై ఎంతటి అమానుషమైన దాడికిపూనుకున్నారో మనమంతా చూస్తూనే ఉన్నాం. ఒకవైపున విపరీతంగా వణికిస్తున్న చలిని కూడా లెక్కచేయక, తమ తిండి తాము సమకూర్చుకుంటూ, రోజులకొద్దీ రోడ్లపై నినదిస్తూ నిరసన తెలుపుతున్న రైతులపై పోలీసులతో విరుచుకుపడ్డారు. వాళ్ళ హక్కులపై నీళ్ళు చల్లి బెదిరింపులకు పాల్పడ్డారు. అయినా సరే... ఆడవాళ్ళు, ముసలివాళ్ళు, వికలాంగులు, అనేక వ్యాధులతో బాధలు పడుతున్న వారు, అనాథలు, అభాగ్యులు, అశాంతులు దీర్ఘశ్రుతిలో, తీవ్ర ధ్వనితో దీక్షతో తమ పోరాటాన్ని కొనసాగించారే తప్ప.. ఒక్క అడుగు కూడా వెనుకకు వేయలేదు. ప్రాణాలు సైతం బలిపెట్టారు. ఇదీ వర్గ ఘర్షణలోని నిబద్ధతత్వం. ఇది నిజమైన సమస్యపై నిజాయితీతో చేసే పోరాటం కనుకనే ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీలు సైతం వాళ్ళకు వీడ్కోలు పలుకుతున్నాయి. పద్మవిభూషణాలూ, ప్రభుత్వ పురస్కారాలూ తీసి విసిరికొడుతున్నారు. ఈ ప్రభుత్వ వ్యతిరేక, కార్పొరేటు వ్యతిరేక ఉద్యమం, ప్రపంచాన్ని తన వైపు చూపు మరల్చేలా చేసింది. సంఘీభావాన్ని అందించింది. కెనడా దేశాధినేత సలాము పెట్టాడు. అమెరికాజీఎ టొరంటో, వాంకోవర్, కొలంబియా, సిడ్నీ, కాన్‌బెర్రా లాంటి ప్రాంతాల్లో ఢిల్లీలో రైతుల పోరాటానికి సంఘీభావం వెలువెత్తుతోంది. జాతి, మత బేధాల కతీతంగా అంతర్జాతీయ దృక్పథంతో కష్టజీవులకు తోడు నిలవడమంటే ఇదే. తుదకు దేశద్రోహులని, ఉగ్రవాదులని ఆరోపించినవాళ్ళే దిగివచ్చి చర్చిద్దాం రండని ఇప్పుడు పిలవాల్సి వచ్చింది. వాళ్ళేం చర్చిస్తారో తెలుసు. మరికొన్ని మాయమాటలు, భ్రమల హామీలు గుప్పిస్తారు. మీకోసమే మేమున్నామని బొంకనూ వచ్చు. చేసిన చట్టాలను వెనక్కు తీసుకోవడమే ఏకైక డిమాండ్‌గా ఉన్నప్పటికీ మదగజం అంత తేలికగా కదలదు. ఆ చర్మానికి చురుకు పుట్టాలంటే ఉన్న ఏకైక మార్గం, దేశంలోని కర్షక వీరులందరూ భుజం భుజం కలపాలి. ఐక్యతకుమించిన ఆయుధం లేదు. ఒకరి వెంట ఒకరు కవాతు గీతాలను ఎత్తుకోవాలి. కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు సమస్త కర్షక జనులేకమై కదలాలి. కుల, మత, ప్రాంత లింగ బేధాలకతీతంగా అందరినీ ఏకోన్ముఖంగా నడపగలిగిన స్ఫూర్తినిచ్చే పోరాటం యిది. ఒక్క కర్షకులే కాదు. కార్మికులు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు అందరూ ఈ పోరాటంలో భాగమవ్వాలి. అదొక్కటే అసలైన దారి. కర్షకులకు మాత్రమే పరిమితమైనపోరాటం కాదిది. ఈ దేశంలో ఇక్కడి భూమిపై సంబంధాన్ని పెట్టుకుని చెమటను చిందిస్తూ సంపద సృష్టిస్తున్న కృషీవలులకూ వారితో సంబంధమున్న సకల జనులకూ ఈ నేలకూ ఉన్న బంధపు సమస్య యిది. ఈ భూమిపై నుంచి శ్రామికులను దూరం చేసే సమస్య. తమదేదీ తమకు చెందకుండా చేసే కుట్ర సమస్య. అందుకే అరుణ పతాకం సమరాంగణాన దూకింది. సమస్త శ్రామికులనేకంచేసే నిబద్ధ ప్రయత్నం మొదలయింది.. ఓ గాయకుడా గళమెత్తు. కవీ గొంతువిప్పు, కథకూడా లిఖించు ఉద్యమ గాథల్ని, శ్రామికుల బాధల్ని. "పొలాలనన్నీ హలాలదున్నీ, ఇలాతలంలో హేమం పిండగ – జగానికంతా సౌఖ్యం నిండగ... విరామమెరుగక పరిశ్రమించే, బలం ధరిత్రికి బలికావించే, కర్షక వీరుల కాయం నిండా, కాలువకట్టే ఘర్మజలానికి, ధర్మ జలానికి ఘర్మజలానికి ఖరీదు కట్టే షరాబు లేడోరు" అని చాటింపు చేయాలిప్పుడు. సకల కళాలూ గళాలూ ఉద్యమ మహోత్సవానికి స్వర తోరణాలు శృతి చేయాలి... లెండి, పదండి!

## రైతులకు తక్షణమే ఆర్థిక సహాయం అందించాలి



జగ్గయ్యపేట (ప్రజాపాలన) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నివర్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతు కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని,తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ, ఈమని కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో బస్టాండ్ నుండి పొట్టిశ్రీరాములు విగ్రహం దాక ర్యాలీగా వెళ్లి అక్కడ సామూహిక నిరసన దీక్ష చేపట్టడం జరిగింది.అనంతరం స్థానిక మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాడిశ మురళీకృష్ణ మరియు ఈమని కిషోర్ కుమార్ మాట్లాడుతూ రైతు వెన్ను విరిచిన నివర్ తుఫాన్ కారణం గా ప్రభుత్వం తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని,పూర్తిసహాయం కింద ఎకరాకు 35 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తునికిపాటి శివ, గోపిచారి, నవీన్, శ్రీకాంత్, హేమంత్, గోపి, బ్రహ్మం, త్రిశాంత్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల భారత్ బంద్‌ను జయప్రదం చేయండి : సిపిఐ



జగ్గయ్యపేట (ప్రజాపాలన) : దేశ వ్యాప్తంగా డిశంబర్ 8వ తేదీన జరగబోతున్న భారత్ బంద్ ను జగ్గయ్యపేట రైతులు, ప్రజలు, కార్మికులు, కర్షకులు, వ్యాపార సంస్థలు జయప్రదం చేయాలని సిపిఐ,సిపిఎం,కాంగ్రెస్ పార్టీలు వివిధ ప్రజా సంఘాలు పాల్గొంటా యని సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాస రావు పత్రికాముఖంగా తెలియజే యడం జరిగింది.డిశంబర్ 8 వ తేదీన రైతు సంఘాల,ప్రజా సంఘా ల ఆధ్వర్యంలో బందును జయప్రదం చేయాలని,జగ్గయ్యపేటలోని ప్రజానీకం అందరికీ వ్యాపారవేత్తలకు, బ్యాంకులకు,ప్రభుత్వ కార్యాలయాలకు,విద్యా సంస్థలకు,షాపింగ్ మాల్లు,ఆయిల్ బంక్,చిరువ్యాపారులు వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులు అందరూ ఈ భారత్ బంద్ కు సహకరించాలని వామపక్ష పార్టీలు,రైతు సంఘాలు,అఖిలపక్ష రైతు సంఘాలకు సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు విజ్ఞప్తి తెలియజేసారు.అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న వైసిపి,తెలుగుదేశం పార్టీలు కూడా రైతుల పై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా భారత్ బంద్ కు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు,సిపిఐ మండల కార్యదర్శి అంబోజి శివాజీ, ఏఐటియుసి నియ్షెజక వర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు మెటికల శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారస్థులపై కొరడా ఝులిపించిన సీఐ

### కనకారావు మరియు సిబ్బంది



నందిగామ డిసెంబర్7 ప్రజాపాలన : కృష్ణా జిల్లా సూ ప రింటెండెంట్ ఆఫ్ పోలీస్ రవీంద్రనాధ్ బాబు, ఆదే శాల మేరకు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ వకుల్ జిందాల్ పర్యవేక్షణలో, నందిగామ ఇంచార్జ్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ మురళీ కృష్ణఆధ్వర్యంలో నందిగామ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.కనకరావు, ఎస్ఐ తాతాచార్యులు మరియు సిబ్బంది సేకరించి న సమాచారం మేరకు నందిగామ మండలం రాఘవాపురం గ్రామం వద్దకు వెళ్లి కోట శ్రీనివాస్ అను వ్యక్తి ఇంటి వద్ద 80బస్తాలతో 3840 కేజీలు సుమారు 30,720 రూపాయల విలువ గల బియ్యంను సీజ్ చేసి, కోట శ్రీనివాస్ అను వ్యక్తిని అదుపులోనికి తీసు కుని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడమైనది.ఇదే విధంగా నందిగామ మండల పరిధిలో సుమారు 20,0 00 రూపాయల విలువ కలిగిన గుట్కాలను, ఒక ఇ సుక ట్రాక్టర్ ను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయ డమైనది. అక్రమార్కుల పట్ల చండశాసనుడిలా వ్య వహరించి వారి వ్యాపారాలకు అడ్డుకట్ట వేయడంలో కనకారావు అందెవేసిన చేయిగా చెప్పవచ్చు.

## క్రైస్తవ నాయకులు ఆధ్యాత్మిక చింతన మరియు సామాజిక స్పృహ కలిగి ఉండాలి డాక్టర్ ముల్లర్



చందర్లపాడు డిసెంబర్7 ప్రజాపాలన : చందర్లపాడు మండలపరిధిలో ముప్పాళ గ్రామంలోని యేసుక్రీస్తు ప్రార్థనా మందిరమునందు నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్ మండల కార్యవర్గ సమావేశము కృష్ణాజిల్లా ఉపాధ్య క్షులు కొండూరు హనోకు అధ్యక్షతనజరిగినది. ఈ కా ర్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జార్జి ముల్లర్ పాల్గొని మండల కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.గౌరవ అధ్యక్షులుగా జయంతిరావు, అధ్య క్షులుగా యస్. రవి కుమార్, ప్రధాన కార్యదర్శిగా వై వినీల్ కుమార్, కోశాధికారిగా దేవరాజు, ఉపాధ్యక్షు లుగా కొంద్రు యేసు,కోట షాలేమ్,యస్. రమేష్,సహా యక కోశాధికారి మహేష్ తదితరులను ప్రకటించినా రు. అనంతరం కృష్ణాజిల్లా కోశాధికారి కె పాల్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ 2020 వ సంవత్సరంలో నిర్వహిం చనున్న అన్ని సెమీ క్రిస్మస్ వేడుకలను అత్యంత జా గ్రత్తతో ప్రభుత్వ నిబంధనలకు లోబడి, కొవిడ్-19 ని బంధనలకు తగినట్లుగా సామాజిక దూరాన్ని పాటి స్తూ నిర్వహించాలని, అదేవిధంగా ప్రభుత్వానికి సం పూర్ణంగా సహకరించాలని" తెలియజేశారు. నియో జకవర్గ సేవకులందరిని కలిపి గ్రాండ్ క్రిస్మస్-2020 ని ర్వహించనున్నట్లు ప్రకటించినారు. ఈ సమావేశంలో ప్రవీణ్,స్పర్జన్, యేసు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న రైతుల ఆందోళనకు సంఘీభావంగా ఈ నెల 8న జరుగనున్న భారత్ బంద్‌కు మద్దతు తెలపాలి

విజయవాడ (ప్రజాపాలన) : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 3 వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో రైతులు ఆందోళన బాట పట్టారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే దిశగా మోడీ ప్రభుత్వం ఈ చట్టాలను తెచ్చింది. ఈ చట్టాలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా రైతు సంఘాలన్నీ ఐక్యమై నిరసనలు చేపట్టాయి. గత పది రోజులుగా లక్షలాది మంది రైతులు ఎముకలు కొరికే చలిని కూడా లెక్కచేయక ఢిల్లీ నలుమూలలా ఉద్యమిస్తున్నారు. లాఠీచార్జి, భాష్పవాయువు, జలఫిరంగులు ప్రయోగించినప్పటికీ రైతుల పోరాటం ఏమాత్రం వెనక్కు తగ్గకపోగా మరింత ఉధృతమైంది. రైతుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా కేంద్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తోంది. భారత దేశ రైతుల ప్రయోజనాలను కాపాడాలని, రైతుల పొట్టకొట్టి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ నల్లచట్టాలను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఈ నెల 8న భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది.

## రోడ్డు భద్రతా ప్రచార రథంను ప్రారంభించిన మంత్రి, పేర్ని

### గుంటూరు జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్



గుంటూరు. ప్రజాపాలన : రోడ్డుప్రమాదాల నివారణకు ఒక మహిళ ప్రజల్లో, వాహనదారులకు అవగాహన కలిపించుట గొప్ప విషయం. ఆమె ఒక సాదారణ మహిళ పేరు ఆర్. కె. దుర్గ పద్మజ ఈమె దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదంలో వేలాది మంది చనిపోతున్నారు అని దీని ప్రభావం కుటుంబ మహిళలపై పడుతుంది అని భావించి 2014 లో రోడ్డు సేఫ్టీ-యన్. జి. ఓ అనే స్వచ్ఛంద సంస్థ ను ప్రారంభించటము జరిగింది. అప్పటినుండి భారత ప్రభుత్వం మినిస్టరీ ఆఫ్ రోడ్డు ట్రన్స్పోర్ట్ మరియు హైవే వారి ఆదేశాలమేరకు తనవంతు గా స్వచ్ఛంద ముగా రహదారి భద్రతా వారోత్సవాల సమయంలో అనేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు, అంతే కాకుండా సంవత్సరం పొడవునా ప్రజల్లో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు తమ యన్. జి. ఓ సంస్థ ద్వారా నిర్వహించారు ఈమె చేస్తున్న రహదారి భద్రతా ప్రచారం పై 2016 భారత ప్రభుత్వం విశాఖపట్నం లో నిర్వహించిన రెండు రోజుల రోడ్డు సేఫ్టీ వర్కుషాప్ లో డేలిగేట్ గా అవకాశం వచ్చింది. కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రతా బిల్లు ను పార్లమెంటు లో పెట్టినప్పుడు రోడ్డు భద్రతా బిల్లు ను స్వాగతిస్తూ యన్. జి. ఓ తరుపున వాహనదారులకు అవగాహన కలిపించటము కూడా జరిగింది. 2014 నుండి ప్రతి సంవత్సరం గుంటూరు జిల్లాలో కోటప్పకొండ జాతరకు వచ్చే వేలాదిమందికి రోడ్డు భద్రత పై అవగాహన కోసం ఫోటో ఎక్సిబిషన్ స్టాల్ ఏర్పాటు చేయడం, ఆడియో సిస్టం కలిగిన రోడ్డు భద్రతా ప్రచార రథం ఏర్పాటుచేసి తనవంతుగా ప్రచారం చేయడం జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి నాయకత్వం లో ఈ రాష్ట్రంలో వివిధ రంగాల్లో మహిళలు స్వచ్ఛంద ముగా చేస్తున్న సేవలు గుర్తింపు లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పేర్ని వెంకటరామయ్య గారు గత ఆరు సంవత్సరాల నుండిరోడ్డు భద్రత పై అనేక కార్యక్రమాలు నిర్వహి0చిన రోడ్డు సేఫ్టీ-యన్. జి. ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ గారికి ప్రశంసా పత్రాన్ని ఇవ్వడం జరిగింది. కోవిడ్19 పై విస్తృతంగా అవగాహన, సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై అవగాహన, స్వచ్ఛ భారత్ పై, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా అనేక ప్రభుత్వ పధకాల పై ప్రజల్లో అవగాహన కోసం పనిచేసే మహిళ స్వచ్ఛంద సంస్థ ను అనేకమంది పెద్దలు సహకారం అందించండము జరుగుతుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పనిచేసే రీజినల్ ఆఫీసర్ యస్. కె. సింగ్ మోర్త్ గారు స్వయంగా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ కార్యాలయాన్ని చీఫ్ ఇంజినీర్ ఆర్. మనోహర రెడ్డి గారితో సందర్శించి తన వంతు గా ఢిల్లీ మోర్త్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ లో మహిళ చేస్తున్న రోడ్డు భద్రత కార్యక్రమంగురించితెలపటం జరిగింది.నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు గారు మరియు శాసనసభ సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి గారి ప్రోత్సాహం తో గుంటూరు జిల్లాలో రహదారి భద్రతా కమిటీ లో యన్. జి. ఓ కేటగిరీలో నాన్ ఆఫీషల్ సభ్యులు గా కూడా అవకాశం వచ్చింది. రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రజల్లోవిస్తృతంగా అవగాహనకోసం రోడ్డు సేఫ్టీ ఎన్జీఓ ని స్థాపించి స్వచ్ఛంద ముగా అనేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించే ఆర్. కె. దుర్గ పద్మజ గారిసేవలు ఇంకా పెరగటానికి యన్. జి. ఓ సంస్థ కి అవకాశం ప్రభుత్వం కూడా ప్రోత్సాహము ఇవ్వాలని ఇటువంటి మహిళా యన్. జి. ఓ సంస్థలు ఈరాష్ట్ర ప్రభుత్వానికే గర్వకారణం.

ప్రజాపాలన : భారతీయ మాజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ విద్యుత్ శాఖ లో ఉన్న కార్మిక ట్రేడ్ యూనియన్ ఐన ఆంధ్ర రాష్ట్రపవర్ ఎంప్లాయిస్ యూనియన్ జి.445 సెంట్రల్ పవర్ డీస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ కమిటీ ఎన్నిక గుంటూరులో బి. యమ్. యస్ కార్యాలయంలోబి. యమ్. యస్ రాష్ట్ర అధ్యక్షులు మన్నవ శ్రావణ కుమార్ ఆంధ్రరాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు సి. రాం గోపాల్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి యస్ గురుబ్రహం ల ఆధ్వర్యంలో జరిగింది.అధ్యక్షులు గా ఆర్. బంగారయ్య, ఉపాధ్యక్షులుగా పి. శ్రీనివాస బాబు మరియు యన్ .సింహాచలం కార్యదర్శిగా వి. మోషే రాజు సహ కార్యదర్శిగా జి. సీతారాం ట్రెజరర్ గా ఆర్. వి. శంకర్ల తో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.నూతన కమిటీ ని ఎన్నుకున్న సభ్యులు అభినందించారు.

## ఎమ్మెల్యేలు భూకబ్జాలు చేయడం,బ్లాక్ మెయిల్ చేసి కోట్లలో డబ్బులు దోచుకోవడం జరుగుతావుంది : ఆంధ్ర బహుజన ప్రజావేదిక



అనంతపురం ప్రజాపాలన : అనంతపురం జిల్లా, పుట్టపర్తి నియోజకవర్గం పరిధిలోని నల్లమాడ మండలం, రాగానిపల్లి అనే కుగ్రామం నందు "అంబేద్కర్ గారి 64వ వర్ధంతి" సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అంపావతిని గోవిందు గారు మాట్లాడుతూ గత టీడీపీ 5ఏళ్ల పాలనలో బహుజనులపై దాడులు, దౌర్జన్యాలు, అణచివేతలు, అవమానాలు, అత్యాచారాలు, హత్యలు, కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని, అప్పటి ఎమ్మెల్యేలు భూములను కబ్జా చేస్తున్నారని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని వందల కోట్లు దోచుకున్నారని, నామినేటెడ్ పదవులన్ని తన కమ్మ కులానికే ఇచ్చుకొన్నారని, తన కులపాలను నెత్తిన పెట్టుకొని, ఓట్లు వేసి,వేయించిన ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీలను అన్ని విధాలుగా హింసించారని టీడీపీని 2019 ఎన్నికల్లో 23సీట్లకు పరిమితం చేసి, వైసీపీకి 151సీట్లు వచ్చే విధంగా బహుజనులు అందరూ గంప్పగుతుగా ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే, గత టీడీపీ 5ఏళ్ల పాలనలో జరిగిన వాటికి రెటింపు స్థాయిలో కేవలం ఈ 18నెలల కాలంలోనే దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, కబ్జాలు, దోచుకోవడాలు జరుగుతున్నాయి. ఇక ఇప్పటి వైసీపీ ఎమ్మెల్యేలు అయితే గెలిచిన అనతి కాలంలోనే యధేచ్చగా వ్యక్తులకు సంబంధించిన సొంత పట్టా భూములను కబ్జా చేసుకోవడం, భూములు కొన్న పట్టాదారులు ఇది అన్యాయమని నిలదిస్తే వారిపై ఉద్యోగులు అనే కనికరం కూడా లేకుండా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసును పెట్టించి జైలుకు పంపించడం, ప్రభుత్వ భూముల్లో ఇండ్లు కట్టారని బ్లాక్ మెయిల్ చేసి కోట్లలో డబ్బులు దోచుకోవడం, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి గారు వైసీపీ మా రెడ్ల ప్పార్టీ అని బహిరంగంగా చెప్పుకోవడం, నామినేటెడ్ పదవులన్ని తమ రెడ్డి కులానికే ఇచ్చుకోవడం,వైసీపీకి కష్టతరంగా మారింది.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మె ల్యే డా.మొండితోక.జగన్ మోహన్ రావు, జిల్లా కలెక్టర్ ఇంతియాజ్



చందర్లపాడు డిసెంబర్7 ప్రజాపాలన : చందర్లపాడు గ్రామంలో ఎన్.ఆర్.యూ. ఎమ్. నిధులు రూ.90.00 లక్షల రూపాయల అంచనా విలువతో నూతనంగా ని ర్మించనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవన నిర్మాణానికి, నాబార్డ్ ఆర్.డి ఎఫ్ ఎక్స్ఎక్స్ వి నిధులు రూ . 1.14.30 లక్షల అంచనా విలువతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు మౌలిక సదుపాయాల కల్పనకు ,ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ రూ.61.80 లక్షల అం చనా విలువతో నూతనంగా నిర్మించనున్న గ్రామ స చివాలయ భవనం-3 మరియు రైతు భరోసా కేంద్రం-3 భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ తో కలిసి ఎమ్మెల్యే డా.జగన్ మోహన్ రావు శంకుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని, ఆయన సహకారంతో మండల కేంద్రమైన చందర్లపాడు గ్రామంలో స్కిల్ డె వలప్మెంట్ సెంటర్ ఏర్పాటుతో పాటు ,నాడు-నేడు కా ర్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి మౌలిక సదుపా యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల అతిథి ఉపాధ్యాయుల మొర వినండి సారో



విజయవాడ7డిసెంబర్.ప్రజాపాలన: రాష్ట్రవ్యాప్తంగా మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకులాలలో ప నిచేస్తున్న వేల మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయిలు గత 8నెలలుగా జీతాలు లేక కుటుంబం పోషణ భారమై కాలాన్ని వెల్లదీస్తు న్న విషయం విదితమే వీరి సమస్యల పరిష్కారం కొ రకు బీసీ సంక్షేమ సంఘ శా ఖామాత్యులు వేణుగో పాలకృష్ణని యూనియన్ నా యకులు కలసి వారి గోడు వెళ్లబోసుకున్నారు.దీనికి స్పందించిన అయన వారి సమస్యలకు తగిన పరి ష్కారం కొరకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిన ది.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు తెనాలి బాబురావు,పరోక్షంగా సహకరించిన గౌరవ సలహాదారు కురగంటి.దిలీప్ తదితరులుఉన్నారు.

## పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన సామాజిక కార్యకర్త మెటికల





జగ్గయ్యపేట (ప్రజాపాలన) : జగ్గయ్యపేట నియ్షెజకవర్గ,పట్టణ సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు డిశంబర్ 7 పుట్టిన రోజు సంధర్భంగా 7వ సచివాలయం పరిధిలో సచివాలయ సిబ్బంది,వాలంటరీల సమక్షంలో 13,14వ వార్డులలో గల గర్భిణీ, బాలింతల మహిళలకు బ్రెడ్,పాలు అందించటం జరిగింది.ఇదే వేడుక సందర్భంగా పద్మావతి నగర్ లో గల లెప్రసీ హెూమ్ లో గల లెప్రసీకి గురైన వారికి మద్యాహ్నం ఆహార పొట్లాలను అందించటం జరిగింది. అనంతరం పర్యావరణ ప్రేమికునిగా జయంతిపురం,వేదాద్రి మధ్యలో గల అటవీ భూమిలో పర్యావరణం కాపాడుదాం, కాలుష్యాని పారద్రోలుదాం,వన సంరక్షణే మానవాళి సంరక్షణ,అడవుల పెంచుదామనే నినాదంతో వృక్షో రక్షితి రక్షితః గా సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు పుట్టిన రోజు సంధర్భంగా మొక్కను నాటడం జరిగింది.ఈ సంధర్భంగా సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు మాట్లాడుతూ అభివృద్ధి, గనుల పేరుతో అడవులను నాశనం చేయవద్దని,పర్యావరణాని ప్రేమించే ప్రతి ఒక్కరు వారి శుభకార్యక్రమాలను అడవిలో మొక్కలను నాటి పర్యావరణాని కాపాడాలని, మానవ సేవే మాదవ సేవతో ఆకలి గొన వారికి చేతనైనంత ఆహారాని అందించాలని,ప్రతి ఒక్కరు సమాజంలో ప్రతి ఒక్క అంశాలను తెలుసుకొని వాటి పైన ప్రజల పడుతున్న ఇబ్బందులు పైన ప్రశ్నించే మనస్సుతత్వాని పెంపొందించుకోవాలని,మనిషిగా పుట్టిన మనందరం భవిష్యత్ తరాల వారికి మనం పర్యావరణాని కాపాడి మంచి గాలి,నీరు అందించాలని ఆయన తెలియజేసారు.

## డిప్యుటేషన్ సమస్యలను యూనియన్ల సహకారంతో పరిష్కరించుకోండి

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని

గుడివాడ, డిసెంబర్ 7 (ప్రజాపాలన) : విద్యాశాఖలో డిప్యుటేషన్ వంటి సమస్యలను నిబంధనల ప్రకారం యూనియన్‌ల సహకారంతో పరిష్కరించుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) సూచించారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నానిని కానుమోలులో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జీఎస్ఎస్ బాబు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను అంగలూరు డైట్ కళాశాలకు డిప్యుటేషన్ ఇప్పించాలని కోరారు. దీనిపై మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ డిప్యుటేషన్ల విషయంలో ఎటువంటి గందరగోళానికి అవకాశం లేకుండా నిబంధనల మేరకు నడుచుకోవాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు తాము పనిచేసే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే అక్కడి నుండి ఇతర ప్రాంతాలకు పంపడం వల్ల కొన్ని ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉంటుందని, ఈ విషయంలో సిఫార్సులకు తావుండదని మంత్రి కొడాలి నాని తెలిపారు.

# 'సర్కారు బడుల్లో ఆంగ్ల బోధనపై సినిమా తీస్తా'



విశాఖపట్నం (ప్రజాపాలన) : సర్కారు బడుల్లో ఆంగ్ల బోధన ఆవశ్యకత, యూనివర్సిటీల్లో విద్యా బోధన తీరు, విద్యార్థుల నడవడిక తదితర అంశాలపై సినిమా నిర్మించనున్నట్లు ప్రముఖ దర్శకుడు, నిర్మాత ఆర్. నారాయణమూర్తి తెలిపారు. ఫిబ్రవరిలో కొత్త సినిమా నిర్మాణానికి శ్రీకారం చుడతానని తెలిపారు. ఆదివారం నర్సీపట్నం వచ్చిన ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ సామాజిక అంశాల ఆధారంగా సందేశాత్మకంగా ఈ సినిమా ఉంటుందన్నారు. కరోనా చిత్ర పరిశ్రమంపై తీవ్ర ప్రభావం చూపించిందని, ఈ కారణంగా సినిమా నిర్మాణంలో జాప్యం జరిగిందన్నారు. తాను తీయబోయే సినిమాను విశాఖ, విజయనగరం జిల్లాల్లో చిత్రీకరిస్తానని తెలిపారు.

# గ్యాస్ సిలిండర్ పేలుడు..



కృష్ణా జిల్లా (ప్రజాపాలన) : విజయవాడ ప్రసాదంపాడులోని ఓ ఇంట్లో సిలిండర్ పేలిపోవడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పేలుడు సంభవించడంతో ఇల్లు ధ్వంసం అయ్యింది. పేలుడు ధాటికి ఇంటి పై కప్పు ఎగిరి రోడ్డుపై పడింది. భయంతో స్థానికులు పరుగులు తీశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దుర్గమ్మ ఆలయంలో 'గుడికో గోమాత' కార్యక్రమం ప్రారంభం



విజయవాడ (ప్రజాపాలన) : ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో 'గుడికో గోమాత' కార్యక్రమం సోమవారం ఉదయం ప్రారంభమైంది. తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి హిందూ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి వెల్లంపల్లి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ మల్లాది విష్ణు ,టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టీటీడీ ఈవో జవహర్ రెడ్డి, జేఈవో బసంత్ కుమార్, రమణ దీక్షితులు, దుర్గ గుడి ఆలయ చైర్మన్ పైలా సోమినాయుడు, ఈవో సురేష్ బాబు, ఎమ్మెల్యే జోగి రమేష్, బొప్పన భవకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. "గుడికో గో మాత' కార్యక్రమం ప్రారంభించాలని టీటీడీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నాం. గోవును పూజిస్తే తల్లిని పూజించినట్టే. అన్ని దేవాలయాలకు గోవులను అందజేస్తాం. భక్తులు కూడా టీటీడీకి గోవులను ఇవ్వటానికి ముందుకు రావాలి. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పాటు పీఠాధిపతుల ఆధ్వర్యంలో ఉన్న అన్ని ప్రముఖ దేవాలయాలకు గోవులను అందిస్తాము. భక్తులు గో దానము కొరకు టీటీడీని సంప్రదించండి. గోవుల సంరక్షణ విషయంలో ఆలయ అధికారులు పూర్తి బాధ్యత వహిస్తారు' అని తెలిపారు.

### దాతలు ముందుకు వచ్చి గోవులను అందజేయాలి

మంత్రి వెల్లంపల్లి మాట్లాడుతూ.. 'ప్రతి ఒక్కరు గోవులను పెంచాలనే ముఖ్య ఉద్దేశ్యం తో ఈ కార్యక్రమం ప్రారంభించాం. దాతలు కూడా ముందుకు వచ్చి టీటీడీ, హిందు ప్రచార పరిషత్‌కి గోవులు అందజేయాలి' అని కోరారు.

# కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు నారా లోకేష్ లేఖ



అమరావతి (ప్రజాపాలన) : కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు నారా లోకేష్ లేఖ రాశారు. ఏలూరులో అత్యవసర పరిస్థితి ప్రకటించాలని లేఖలో లోకేష్ కోరారు. ఏలూరులో వందలాది మంది అపస్మారక స్థితిలోకి వెళ్తున్నారని తెలిపారు. రికవరీ రేటు అధికంగా నమోదు చేసేందుకు త్వరగా డిశ్చార్జ్ చేస్తున్నారని పేర్కొన్నారు. మాస్ హిస్టీరియా అంటూ ప్రచారం చేయడంపైనే ప్రభుత్వం దృష్టి పెట్టిందని లేఖలో నారా లోకేష్ వివరించారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతులకు మేలు జరిగేలా పనిచేయాలి

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ, డిసెంబర్ 7 (ప్రజాపాలన) : సీఎం జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తోందని, వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతులకు మేలు జరిగేలా పనిచేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నానిని వైసీపీ గుడివాడ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ తోట నాగరాజు, నాగవరప్పాడు ప్రముఖుడు మెరుగుమాల వెంకటేశ్వరరావు తదితరులు కలిశారు. ఈ సందర్భంగా మెరుగుమాల మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా తోట నాగరాజును నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి కొడాలి నానికి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ వ్యవసాయరంగంపై ఎప్పటికపుడు సీఎం జగన్మోహనరెడ్డి సమీక్షలు చేస్తూ వస్తున్నారన్నారు. చంద్రబాబు హయాంలో ఐదేళ్ళలో రైతులకు కేవలం రూ.12వేల 731కోట్ల రుణమాఫీ చేశారన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో రూ.13,463కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. విత్తనం కొనుగోలు దగ్గర నుండి విక్రయించే వరకు జగనన్న ప్రభుత్వం రైతుకు తోడుగా ఉంటోందన్నారు. ఈ నెల 9వ తేదీన గుడివాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవం జరుగుతోందని చెప్పారు. నూతన మార్కెట్ కమిటీ సభ్యులు రైతులకు అండగా నిలవాలని మంత్రి కొడాలి నాని కోరారు.

# బియ్యం కార్డులకు ఆదాయపు పన్ను చెల్లింపుదారులు అనర్హులు

### పాత కార్డుల పునరుద్ధరణకూ అవకాశం లేదు

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ, డిసెంబర్ 7 (ప్రజాపాలన) : బియ్యం కార్డులు పొందేందుకు ఆదాయపు పన్ను చెల్లింపుదారులు అనర్హులని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చెప్పారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నానిని గుడివాడ పట్టణం రైల్వేస్టేషన్ రోడ్డులో నివాసముంటున్న తిరుమరెడ్డి శ్రీనివాసరావు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసీ ఏజెంట్‌గా పనిచేస్తున్న తనకు ఏడాదికి రూ.1.20లక్షల నుండి రూ.1.50లక్షల వరకు ఆదాయం వస్తోందన్నారు. ఎల్ఐసీ నుండి వచ్చే ఈ మొత్తానికి ముందుగానే ప్రభుత్వ పనులను మినహాయిస్తున్నారన్నారు. ఏడాది చివరన నాకు అంత ఆదాయం లేదని, మినహాయించిన పన్నును తిరిగి ఇప్పించాలని ఆడిటర్ ద్వారా ఇన్‌కమ్ టాక్స్ ఫారం-16ను దాఖలు చేస్తున్నానన్నారు. దీంతో మినహాయించిన సొమ్మును తిరిగి నా అకౌంట్‌కు పంపిస్తున్నారన్నారు. తాను ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్ వేయడం లేదని, రిఫండ్ అని, తనకు రద్దయిన బియ్యం కార్డును పునరుద్ధరించాలని కోరారు. దీనిపై మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ డిసెంబర్ నెల రేషన్ కోటా కింద బియ్యం కార్డులకు మాత్రమే నిత్యావసర సరుకులను ఇస్తామన్నారు. గత నెల వరకు నిత్యావసర సరుకులు తీసుకుని ఈసారి ఆగిపోయిన కార్డుల్లో ఎవరైనా అర్హులుంటే ఆయా కార్డులను పునరుద్ధరించుకోవచ్చన్నారు. సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల్లో పూర్తి వివరాలను అప్‌లోడ్ చేయించుకుంటే అర్హతలను బట్టి నిత్యావసర సరుకులను అందజేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలసరి ఆదాయం రూ.10వేలు, పట్టణాల్లో రూ.12వేలకు పైగా ఆదాయం కల్గివుండడం, ఆదాయపు పన్ను చెల్లించడం, నాలుగు చక్రాల వాహనాన్ని కొనుగోలు చేయడం, నెలకు 300 యూనిట్‌లకు పైగా విద్యుత్‌ను వాడడం, పట్టణాల్లో వెయ్యి చదరపు అడుగుల కన్నా ఎక్కువ స్థలంలో ఇల్లు ఉండడం, మూడెకరాల కన్నా ఎక్కువ మాగాణి, పదెకరాల కన్నా ఎక్కువ మెట్ట భూమి కల్గివుండడం తదితర కారణాల వల్ల బియ్యం కార్డులను నిలిపివేయడం జరుగుతుందన్నారు. అటువంటి కార్డులను పునరుద్ధరించే అవకాశం లేదన్నారు. ఆదాయపు పన్ను చెల్లించే వారు తమకు అంత ఆదాయం లేదని, బియ్యం కార్డులను పునరుద్ధరించాలని కోరుతున్నారని, పన్ను చెల్లించే వారికి బియ్యం కార్డులను కొనసాగించే పరిస్థితి ఉండదన్నారు. పన్ను చెల్లింపుదారులు ఆదాయపు పన్నుశాఖ అధికారులను కలిసి వారికి వాస్తవంగా పన్ను చెల్లించేంత ఆదాయం లేకపోతే ఆ విషయాన్ని తెలియజేయవచ్చని మంత్రి కొడాలి నాని సూచించారు.

# వైద్యం, ఆరోగ్యపరంగా అన్ని వాగ్దానాలనూ అమలు చేస్తున్నాం

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ, డిసెంబర్ 7 (ప్రజాపాలన) : గత 17నెలల కాలంలోనే వైద్యం, ఆరోగ్యపరంగా మేనిఫెస్టోలో చెప్పిన అన్ని వాగ్దానాలనూ అమలు చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చెప్పారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నానిని గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ 8వ లైన్‌కు చెందిన కావూరి నాగకుమార్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లి అలివేలుమంగ పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతోందన్నారు. పెదఅవుటపల్లిలోని పీబీ సిద్దార్ధ మెడికల్ కళాశాలలో వైద్యం చేయిస్తున్నానన్నారు. అయితే ఈ ఆసుపత్రిని కోవిడ్ ఆసుపత్రిగా మార్చారన్నారు. ప్రస్తుతం అలివేలుమంగకు వైద్యం అందడం లేదని, విజయవాడలోని కార్పోరేట్ ఆసుపత్రులు నాగార్జున, కామినేనిలలో ఎక్కడైనా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందేలా చూడాలని కోరారు. దీనిపై మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ అలివేలుమంగకు అవసరమైన వైద్యాన్ని నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా ఉచితంగా పొందవచ్చన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో మొత్తం 2,434 వ్యాధులకు ఉచిత వైద్యసేవలను విస్తరింపజేశామన్నారు. పోస్ట్ కోవిడ్ చికిత్సను కూడా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువచ్చామన్నారు. అలాగే హైదరాబాద్, బెంగళూర్, చెన్నై వంటి నగరాల్లోనూ 130కి పైగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లోనూ అర్హులకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలను అందిస్తున్నామన్నారు. రూ.5లక్షల వార్షిక ఆదాయం వరకు ఉన్న ప్రతి కుటుంబానికీ ఆరోగ్యశ్రీని వర్తింపజేశామని, రాష్ట్రంలో 1.42కోట్ల కుటుంబాలు ఈ పథకం పరిధిలోకి వచ్చాయన్నారు. రూ.వెయ్యి దాటిన ప్రతి వైద్య ఖర్చునూ ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి కొడాలి నాని తెలిపారు.

# క్రిస్టల్ హొండా షోరూంకు మరో పేరు నాణ్యత

- క్రిస్టల్ హొండా షోరూం ప్రారంభించిన మంత్రి ఆదిమూలపు సురేష్.
- నాణ్యమైన సర్వీసింగ్, అందుబాటులో కంపెనీ ఒరిజనల్ స్పేర్పార్ట్సు
- విశిష్ట అతిథిగా పాల్గొన్న చీరాల మాజీఎమ్మెల్యే ఆమంచి







యర్రగొండపాలెం(ఒంగోలు) : క్రిస్టల్ హొండా షోరూం కు మరో పేరు నాణ్యత, నాణ్యతకు ప్రతిరూపం క్రిస్టల్ హొండా షోరూం అని, చీరాల పరిసర ప్రాంత ప్రజలు గొప్పగా చెబుతూ ఉంటారు, అటువంటి షోరూం యర్రగొండపాలెంలో ప్రారంభించడం ఆనందంగా ఉందని, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. యర్రగొండపాలెంలో కొత్తగా ఏర్పాటుచేసిన క్రిస్టల్ హొండా షోరూంకు, ఆదివారం విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రారంభోత్సవం చేశారు. చీరాలకు చెందిన క్రిస్టల్ హొండా యాజమాన్యం వారు, యర్రగొండపాలెంలో కూడా, ఈ శాఖను ఏర్పాటు చేయగా మంత్రి వారిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ ను మాజీ ఎమ్మెల్యే ఆమంచి లను, షోరూమ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా సన్మానించారు. మొదటి వాహనాన్ని, కస్టమర్ కు మాజీ ఎమ్మెల్యే ఆమంచి అందజేశారు. మరో విశిష్ట అతిథిగా, చీరాల మాజీఎమ్మెల్యే ఆమంచి.కృష్ణమోహన్ పాల్గొన్నారు. క్రిస్టల్ హొండా మేనేజింగ్ పార్టనర్లు కంకట శివప్రసాద్, కంకట వెంకటేశ్వర ప్రసాద్ లు, ఈ సందర్భంగా మంత్రికి, ఆమంచికి కృతజ్ఞతలు తెలిపారు. వాహనదారులకు కూడా చౌక ధరలకు వాహనాలు అందిస్తామని, నాణ్యమైన సర్వీసింగ్, కంపెనీ ఒరిజినల్ స్పేర్పార్ట్సు అందుబాటులో ఉంటాయని వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్, యర్రగొండపాలెం ఏఎంసి చైర్మన్ మూర్తి రెడ్డి, మాజీ ఎంపీపీ చాదురి విజయభాస్కర్, మండల కన్వీనర్ దొంత కిరణ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ అంబిరెడ్డి రామిరెడ్డి, యర్రగొండపాలెం వైస్సార్సీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.









# రైతులకు అది చేస్తాం.. ఇది చేస్తాం.. అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వటమేనా.?

- మేధావుల ఫోరం సభ్యులు జంపాల గంగాధరరావు
- అన్నదాతకు అండగా ఉంటారా..?,ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పడమేనా.?
- భారతబంద్ ని జయప్రదం చేయండి, దేశ వ్యాపిత రైతుల ఆందోళనలను బలపరచండి
- రాజకీయపార్టీల వారందరూకూడా రైతన్నకు చేయూతను అందించాలి



ఒంగోలు (ప్రజాపాలన) : కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్యాయపు బిల్లులను, రద్దు పరచాలని డిమాండ్ చేస్తున్న రైతులఆందోళనకు మద్దతుగా, నేడు తలపెట్టిన భారత్ బంద్‌కు పాలక, ప్రతిపక్ష పార్టీల వారు సహకరించాలని, తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షులు, ఆంధ్ర మేధావుల ఫోరం సభ్యులు, పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు జంపాల గంగాధరరావు కోరారు. భారత్ బంద్ కు మద్దతు ప్రకటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, వాణిజ్యసంస్థల వారు, అన్నివర్గాల ప్రజలు, సంస్థలు, సంఘాలవారు స్వచ్ఛందంగా రైతులు ఆందోళనకు మద్దతు పలుకుతున్నారు, మరి రాజకీయపార్టీల మాటేంటి.?, రైతులకు అది చేస్తాం.. ఇది చేస్తాం.. అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వటమేనా.?,ఆయా పార్టీల వారు, అన్నదాతకు అండగా నిలిచేదేమైనా ఉందా.?, అంటూ సూటిగా ప్రశ్నించారు.అధికార వైసిపి,ప్రతిపక్ష టిడిపి, జనసేన ఇతరరాజకీయపార్టీల వారందరూకూడా రైతన్నకు చేయూతను అందించాలి అని ఆయన కోరారు. రైతు ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధరకు చట్టం చేయమని, రైతులు రుణగ్రస్తులు కాకుండా చూడమని, లక్షలాదిమంది రైతులు గత నవంబర్ లో ఢిల్లీ సరిహద్దులలో వణికే చలిలో రోడ్ మీద పడుకుంటూ అక్కడే అన్నం వండుకుంటూ, చట్టాలు రద్దు చేసే దాకా ఆందోళన విరమించబోమని ధృడ దీక్షతో ఆందోళన చేస్తున్నారన్నారు.మరోవైపు ప్రభుత్వ వైఖరికి నిరసనగా డిసెంబర్ 8న భారత్ బంద్ చేయాలని 500 రైతుసంఘాలు పిలుపునిచ్చాయి. ఒక వైపు ప్రజలు కరోనాతో ఇబ్బందులు పడుతూ ఉపాధి కోల్పోయి,అవస్థలు పడుతున్న ఈ సమయంలో ఈ చట్టాలు చేయటం దుర్మార్గం.రైతుల ఆందోళనను పక్కదోవ పట్టించే విధంగా కేంద్రప్రభుత్వం రైతులపై నిర్బంధాన్ని ప్రయోగించటం సిగ్గుచేటు అని ఆయన అన్నారు.ఆంధ్రరాష్ట్రంలో రైతు సమస్యలపై మాట్లాడే ప్రధాన పార్టీలు తెలుగుదేశం, వైసీపీ, జనసేన కూడా భారత్ బంద్లో కలసి రావాలని, రైతులు పోరాటానికి మద్దతు ఇవ్వాలని జంపాల గంగాధరరావు విజ్ఞప్తి చేశారు.

# వరద ఉధృతికి కోసుకుపోయిన రోడ్డు

### అధికారులు కాస్త దృష్టి పెట్టండి



గుడ్లూరు (ప్రజాపాలన) : ఇటీవల వచ్చిన నివర్ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షానికి, ఉప్పొంగిన వరదలకు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. గుడ్లూరు గ్రామ పరిసరాల్లో ప్రవహించే ఉప్పుటేరు,ఎలికేరు,మన్నేరుకు వచ్చిన వరదల కారణంగా రోడ్లు కొన్నిచోట్ల కోతలకు గురై కొట్టుకుపోవడం జరిగింది. ముఖ్యంగా గుడ్లూరు-బసిరెడ్డిపాలెం రోడ్డు దారుణంగా కోతకు గురై ,రాత్రిపూట ప్రయాణం చేసేవారికి ముప్పు తప్పదని హెచ్చరిస్తున్నాయి. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆ దారివెంట ప్రమాదానికి ఎవరైనా గురి కాక తప్పదని పలువురు వాహనచోదకులు విమర్శిస్తున్నారు. ఆ వరదల కారణంగా కొన్నిచోట్ల రైతుల పంట భూములు మేటవకు గురై సాగు చేయుటకు ఆటంకంగా మారాయి.అలాంటి రైతులను గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని పలువురు రైతులు డిమాండ్ చేశారు.గుడ్లూరు నుంచి బసిరెడ్డి పాలెంనకు వెళ్లే రోడ్డును చాలా సంవత్సరాలుగా పట్టించుకున్న అధికారులు లేరని,ఆమార్గం గుండా ప్రయాణం చేయడానికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇటీవల కాలంలో వచ్చిన వరదలకు,కురిసిన వర్షానికి రోడ్డు మొత్తం దాదాపు పూర్తి స్థాయిలో గుంతల మయంగా తయారైంది అని అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి రోడ్డు ను బాగుచేయాలని ఆయా గ్రామాల్లోనికి ప్రయాణిస్తున్న ప్రజలు కోరుతున్నారు.ఆరోడ్డు వెంట వెళ్లే మార్గంలో మిరప పంటలు వేసిన పొలాలు పూర్తిగా నీటివూటుకు గురై పంట నష్టం వాటిల్లింది. చాలా ఎకరాల మిరప పంట దెబ్బతిందని ఈ సందర్భంగా రైతులు తమ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు పంటనష్టపరిహారం చెల్లించే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# నివర్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతన్నలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని జనసేన పార్టీ ధర్నా

రాజవొమ్మంగి డిసెంబర్ 07 (ప్రజాపాలన) : ఆరుగాలం కష్టించి పండించిన పంట ఒక్క నివర్ తుఫాన్ తో నీటిపాలయ్యింది. తక్షణ సాయంగా పదివేల రూపాయలు,పూర్తిసాయంగా ఎకరానికి 35000/- చెల్లించాలని రాజవొమ్మంగి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరోజు నిరాహార దీక్ష పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు డిసెంబర్ 7వ తేదీ సోమవారంనాడు రాజవొమ్మంగి లో దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు బోదిరెడ్డి త్రిమూర్తులు మాట్లాడుతూ నివర్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలంలో ఆరువేల హెక్టార్లలో వరిపంట వేయగా,1300 వందలమంది గవర్నమెంట్ వారి ధాన్యం కొనుగోలుకు నమోదు చేయించుకోగా ఇప్పటివరకూ ఏఒక్కరివద్ద ధాన్యం కొన్న దాఖలాలు లేవు,కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 13 రోజులయినా ఇప్పటి వరకు రైతుల వద్ద ధాన్యం కొనకపోవడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని గుర్రం సాయి,కొచ్చా లోకేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు పోతంశెట్టి శివ ప్రసాద్,కేబుల్ రాజు,సల్మాన్ ఖాన్ మరియు వివిధ గ్రామాలనుండి వొచ్చిన అభిమానులు పాల్గొన్నారు.

# 65 వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షన్ 20-21




విశాఖపట్నం (ప్రజాపాలన) : స్థానిక కె.ఎల్.రావు నగర్ లో వార్డు జి.వి.ఎమ్.సి శానిటేషన్ డిపార్ట్మెంట్ వారు నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ 20-21 అవగాహన ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోన్-5 జోనల్ కమిషనర్ శ్రీధర్ 65 వ వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి బొడ్డు నర్సింహా పాత్రుడు (కేబుల్ మూర్తి) విచ్చేశారు జెడ్ సి మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వ్యాధుల పై అవగాహన కల్పించారు ఇంటి ముందు లేదా ఇంట్లో సీసాల్లో నీరు నిల్వ ఉంచ రాదు అని అలా ఉంచడం వలనే లార్వా ఫామ్ అయ్యి దోమల రూపం లో జీవిస్తుంది అని తెలియచేశారు ఈ కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు మద్దాల అప్పారావు 78 వ వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి గంట్యాడ గోవింద్, శానిటేషన్ ఎస్ ఐ అప్పారావు ఎస్ ఎస్ పైడి రాజు లోకనాథాం రమణ, మణికంత,కాలనీ సభ్యులు డి వి రమణ శరత్, శ్రీనివాస్ రావు, గణేష్, పులి పెంటయ్య, నజీర్ కేవీ ఎస్ నాయుడు యల్లాజి బెనర్జీ పెరిముల్ల, అప్పారావు, సంతోష్ రమేష్, ఆర్ వి రాజు షరీఫ్ కిరణ్ ఇమ్రాన్, అప్పయ్య, అప్పారావు కిరణ్, ప్రసన్న సంతోషి, నాగలక్ష్మి, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 76 వార్డు వైఎస్ఆర్సీపీ అభ్యర్థి దొడ్డి రమణ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



గాజువాక (ప్రజాపాలన) : జీవీఎంసీ పరిధి హౌసింగ్ బోర్డ్ కాలనీ లో ఈ రోజు ఉచిత కంటి వైద్య శిబిరం 76 వార్డు వైసిపి అభ్యర్థి రమణ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ప్రధాన కార్యదర్శి మర్రిపూడి పారదేశి పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరం విశాఖ డైరీ కిమ్స్ ఐకాన్ సౌజన్యంతో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి సహకారంతో నిర్వహించడమైనది అనంతరం ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అన్న సంకల్పంతో పనిచేస్తున్న వార్డ్ అభ్యర్థి దొడ్డి రమణ ను అభినందించారు. అలాగే పేద బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వంనుంచి వచ్చే పథకాలన్నీ ప్రజలకు అందేలా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 248 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా కంటికి సంబంధించి వంద మందికి వైద్య పరీక్షలు జరిపించి 30 మందిని ఆపరేషన్ నిమిత్తం కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ కి తరలించారు ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ టి సి ట్రేడ్ యూనియన్ నాయకులు నక్క వెంకటరమణ,తాటికొండ అచ్చుత్ పిట్ట రెడ్డి, అండిబోయిన సన్నీ, కాలనీ ప్రెసిడెంట్ బ్రహ్మానంద రెడ్డి, ములకలపల్లి ప్రసాద్, బి. దుర్గారావు, గౌరీ, పర్మల, రామారావు, కౌనర్ సమీర్, డి. టి. ఆచారివార చైతన్య సుధ,మురళి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక నిరాహార దీక్షలలో భాగంగా నిరసన




విశాఖపట్నం (ప్రజాపాలన) : పాతగాజువాక జంక్షనులో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలోరైతులకు తక్షణ 10 వేలు రూపాయలు సాయం చేయాలనీ ఎకరాకు 35 వేలు రూపాయలు కోరుతు, జరుగుతున్న సామూహిక నిరాహార దీక్షలలో భాగంగా నిరసన. ఈ కార్యక్రమంలో కోన తాతరావు గడసర్ల అప్పారావు కరణం కనకారావు జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నా రపాత గాజువాక జాతీయ రహదారిపై బైటాయించిన జనసేన కార్యకర్తలు నాయకులను 50 మందిని అదుపులో తీసుకున్న గాజువాక పోలిసులు.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 64వ వర్ధంతి వేడుకలు



విశాఖపట్నం (ప్రజాపాలన) : సోమవారం ఉదయం 8:00 గంటలకు 87 వ వార్డు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 64 వ వర్ధంతి వేడుకలు వడ్లపూడి లక్ష్మీపురం జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర అఖిల గాండ్ల తెలుకల బి సి కార్పొరేషన్ డైరెక్టర్ చిత్రాడ కనక సూర్య పద్మావతి, రాష్ట్ర బి సి సెల్ ప్రధానకార్యదర్శి ఎన్నెటి రమణ, వార్డు అధ్యక్షులు చిత్రాడ వెంకటరమణ,ఎల్ ఐ సి నాయుడు, వడ్లపూడి ఈశ్వరరావు, గాలి నూకరాజు, తిలక్ రాజు, కణితి అప్పలరాజు,ద్వారపూడి బ్రమ్మం, ఆర్ ఎస్ ఎన్ రాజు, పిన్నింటి సంతోష్, హరీష్ వర్మ, సారిపల్లి గణపతి,మహిళా నాయకురాలు సారిపల్లి సత్యవతి, పోలవరపు గోవింద్, వుడా నానాజీ, బద్ద వెంకటరావు, కొమ్మోజు రామకృష్ణ త్రినాథ ఆచారి, ఈర్ని వెంకటరావు, బెల్లంకొండ సీతారామ రాజు,సీరపు నాగరాజు, రాజు, భాస్కరరావు, రవి, సత్తిబాబు, మల్ల సతీష్, శివ, వాసు, లక్ష్మణ, కణితి, యోబు, శ్రీను, ప్రసాద్, కుమార్, అప్పారావు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులు



విశాఖపట్నం (ప్రజాపాలన) : సోమవారం 87వార్డ్ లో నవ రాజ్యాంగ నిర్మాత డా.. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి నివాళులు కణితి అంబేద్కర్ కాలనీ వైసీపీ కార్పోరేటర్ అభ్యర్థి ప్రగడ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలాలు వేసి ఘన నివాళులు అర్పించారు, ప్రగడ వేణుబాబు మాట్లాడుతూ ఏన్ సి ఏన్ టి సోదరులకు ఏ అపద వచ్చిన మీకు నేను తోడుగా ఉంటాను అని చెప్పారు ఆలాగై సిద్ధార్ధనగర్ లో బలిరెడ్డి నాగేశ్వరావు, కే సుహాసిని,అమ్మాజీ, అధ్వర్యం కూడా అంబేద్కర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు సుమారు 150చీరలు విజయలక్ష్మి చేతులు మీదగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, ప్రగడ శీనువాసు, ఇల్లపు రాము, దుగ్గపు దానప్పలు, గిరాడ అప్పన్న బలిరెడ్డి నాగేశ్వరావు, గాలి ఆనంద్, పాలిశెట్టి, పెంటారావు, ఎస్.ఈశ్వర్ రావు, నరవ రమణ, ఆదారి శీను, కె సుహాశిని, పాపారావు, వి ఈశ్వర్ రావు, కే పరిపాలి, శ్రీను, పవడ రమణమూర్తి, బలిరెడ్డి శ్రీను, గుంట్ల శ్రీను, గొనప సన్యాసినాయుడు, కే శ్రీను దాక సత్తిబాబు, కరణం లక్ష్మి, కాంద్రేగుల కృష్ణ, మార్పు గోవిందా, బొండా గోవిందా రాజులు, పాలిశెట్టి శీను, గెద్దాడ అంజి, ఈశ్వర్ రావు, ఏ నూకరాజు, జీ చిన అప్పన్న, ఈ. శ్రీరాములు, కే వేంకటేశ ప్రగాడ శంకరరావు, రాజుకుమారు, పీ దానయ్య, డి రమణారావు, అప్పుడు డీసత్యనారాణ, పీ అప్పలరాజు మొదలగు వారు పాల్గొన్నారు.

# నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి సామాజిక ఉద్యమ జోహార్లు దొడ్డి రమణ



విశాఖపట్నం (ప్రజాపాలన) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 64 వ వర్ధంతి సందర్భంగా సోమవారం గాజువాక జీ వి ఏం సి పరిధి అయిన 76 వార్డు స్వతంత్ర నగర్ లో యూత్ వైఎస్సార్ సీపీ యువ నాయకులు వార చైతన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 76 వార్డు వైఎస్సార్ సీపీ అభ్యర్థి దొడ్డి రమణ పాల్గొని వారి చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దొడ్డి రమణ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత, సకల జీవుల హక్కుల సంరక్షకుడు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తనువు చాలించిన రోజు 1956 డిసెంబర్ 6.దళితులు, నిమ్న వర్గాలు మాత్రమే కాకుండా, యావత్ ప్రపంచ మే నిర్ఘాంతపోయిన రోజు.బాబాసాహెబ్ మరణం ప్రపంచానికి తీరని లోటు, ఆయన యుగయుగాలుగా, తరతరాలుగా, మనిషి మనిషినీ దూరం చేసిన మనువాదన్ని సమూలంగా నాశనం చేసి, నవ భారత రాజ్యాంగాన్ని రూపొందించిన అభినవ మనువు.ఆ మహానుభావుడు భారత సమాజాన్ని ఏ విధంగా రూపొందించాలని భారత రాజ్యాంగాన్ని రచించాడు.

అది నేటికీ సాధ్యం కాలేదు, అంటరానితనాన్ని నిర్మూలించేందుకు, కుల రహిత సమాజాన్ని స్థాపించేందుకు తన జీవిత సర్వస్వం త్యాగం చేసిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.కులమతాలకతీతంగా ప్రతి మనిషికి స్వేచ్ఛ స్వతంత్ర లతో కూడిన జీవనం అవసరమని అందు కోసం నిరంతరం పోరాడిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.దళిత బహుజనుల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు పరితపించిన త్యాగమూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాల రాజ్యాంగాలను తలదన్నే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించి ప్రపంచ మేధావుల మన్ననలు పొందిన మహా మేధావి మన బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ విశ్వం మొత్తం మీద ఎందరో మేధావులు ఉన్నప్పటికీ, ఐక్యరాజ్యసమితి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వ మేధావిగా గుర్తించి ఆయన పుట్టిన రోజును వరల్డ్ నాలెడ్జ్ డే గా ప్రకటించింది. అంటే ఆయన గొప్పతనాన్ని అర్థం చేసుకోవచ్చు. అటువంటి మహానుభావుని వర్ధంతి వేడుకలను ప్రతి ఊరు ప్రతి వాడలో ఘనంగా నిర్వహించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటరమణ, పిట్టా రెడ్డి, దిసీశెట్టి చిన్నారావు, సింహాద్రి బి సాయి, అండి బోయిన సన్నీ, కాకుల మురళీ, దొడ్డి రామకృష్ణ, ములకలపల్లి ప్రసాద్, నాయుడు సుధ, గాలి బాబు రావు, కాకుల రామా రావు, వార రాంబాబు, హరి, రమేష్, సన్యాసిరావు, జెర్రిపోతుల రామారావు, పెంటారావు, పుష్ప, నాయుడు సాయి లక్ష్మి, దేవి, కనక, ధనలక్ష్మి, వాల్ ఎంట్రీలు త్రివేణి రెడ్డి, దాసరి లతా, పితాని పావని, సవకరి మాధురి,వక్కడ అచ్యుత్ రెడ్డి శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వాహనాలు తనిఖీ

### గుడ్లూరు ఎస్. ఐ. మల్లిఖార్జున



గుడ్లూరు (ప్రజాపాలన) : మండల కేంద్రమైన గుడ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ నిషేధిత గుట్కా రవాణాను అరికట్టుటలో భాగంగా అర్ధ రాత్రి సమయంలో గుడ్లూరు ఎస్.ఐ., పోలీస్ సిబ్బంది ఆద్యర్యంలో జాతీయ రహదారిపై ముమ్మరంగా వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో పలు అనుమానాస్పద వాహనాలు ఆపి తనిఖీ చేయుట జరిగింది.అలాగే ఆదివారం సాయంత్రం తెట్టు పరిసరప్రాంతాల్లో ఉన్నకొన్ని దుకాణాలు తనిఖీ చేసి ప్రభుత్వ నిషేధిత పదార్థాలు అయిన గుట్కా, రాజాకైని,జోడాబుల్,తిరంగా లు విక్రయిస్తూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకానుదారులను హెచ్చరించారు.ఈ తనిఖీలో ఎస్.ఐ.మల్లిఖార్జునతో పాటు కొందరు పోలీస్ సిబ్బంది వున్నారు.

# రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు దొరికితే ఇవ్వగలరు : మాజీ సర్పంచ్ నరసరాజు

గుడ్లూరు (ప్రజాపాలన) : పొలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పోగొట్టుకున్న సంఘటన మొగుళ్లూరు గ్రామంలో ఆలస్యంగా వెలుగుచూసింది. జంపని లక్ష్మీ భర్త జంపని నరసరాజు అనే మొగుళ్లూరు గ్రామం నుంచి గుడ్లూరు తహశీల్దార్ కార్యాలయంలో తమ పొలానికి చెందిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఆన్లైన్ చేయించుకోవడం కోసం తన భర్తతోకలిసి నవంబర్ 09తేదీన మోటార్ సైకిల్ పై వస్తు మార్గ మధ్యంలో పోగొట్టుకోవడం జరిగింది.తమపరిధిలో అందరిని అడిగిన తరువాత డాక్యుమెంట్లు పోయినట్లు నిర్ధారించడం జరిగింది. డాక్యుమెంట్లులో వివరాలు ఇలా ఉన్నాయి.606 సర్వే నంబర్లో 3.97సెంట్లు భూమిని రిజిస్టర్ చేయడం జరిగింది. రిజిస్టర్ నెంబర్ 1021/2012. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు తెలియపరచండి.సెల్:98667 25060.గుడ్లూరు పోలీస్ స్టేషన్లో డాక్యుమెంట్లు పోయినట్లు కేసు పెట్టడం జరిగింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# స్పందన కార్యక్రమం



విశాఖపట్నం (ప్రజాపాలన) : ఎల్.కె.వి.రంగారావు ఐపీఎస్ డీఐజీ విశాఖపట్నం రేంజ్ వారు ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా, పోలీస్ పరంగా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం కోసం, మరింత చేరువకావడం కోసం, దూర ప్రాంతంలో ఉన్న విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు నేరుగా ఫోన్ ద్వారా డిఐజి అందుబాటులో ఉంటారు. దానిలో భాగంగానే ప్రతి సోమవారం ఉదయం 11.30 గంటల నుంచి 12.30 వరకు రేంజ్ పరిధిలో ఉన్న మూడు జిల్లాల ప్రజలు స్పందనలో భాగంగా "ఫోన్ ఇన్" కార్యక్రమంలో తమ కార్యాలయము నెంబరుకు 0891 - 2754535 ఫోన్ చేసి తమ సమస్యలను విశాఖ రేంజ్ డి.ఐ.జి., గారికి విన్నవించుకోవచ్చుఅవినీతి రహిత సేవలు అంధించడానికి పోలీసు వ్యవస్థ ఎప్పుడు సిద్దంగా ఉంటుంది. పోలీసు సేవలలో ఫిర్యాదుదారునికి న్యాయం జరగలేదని భావించినప్పుడు, దర్యాప్తు విషయంలో పోలీసులు సరిగా స్పంధించలేదని భావించినా లేదా అవినీతి ఆరోపణలు పైనా ఫోన్ ద్వారాపైననిర్ణయించినసమయంలోసంప్రదించవచ్చు. మూడు జిల్లాల పరిధిలో దూర ప్రాంతాల వారు తమ సమస్యలపై మాట్లాడవచ్చు. అలాగే కోర్ట్ లో ఉన్న వివాదాలు, ఆస్తి తగాదాలు (సివిల్) మొదలైన వివాదాలు పోలీసుల పరిధిలో ఉండవని తెలియజేశారు.

# వంశీకృష్ణ శ్రీనివాస్‌ను కలసిన రాజీవకుమార్ మీనా



విశాఖపట్నం (ప్రజాపాలన) : సోమవారం వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ (గ్రే హౌండ్స్ అండ్ ఆక్టోపస్) రాజీవకుమార్ మీనా కలసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా వేసి సన్మానించారు. గతంలో విశాఖ నగరంలో చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం విశాలాక్షినగర్ ఏ కేఫ్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేఫ్ ఓనర్స్ కి శుభాకాంక్షలు తెలుపుతూ, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని అన్నారు.

# సినిమాస్కోప్

## స్టార్ హీరోలతో వర్క్ చేస్తున్నా స్టార్ డైరెక్టర్స్ లిస్టులో చేరడం లేదే..!



స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి 'అతనొక్కడే' చిత్రంతో ఇండస్ట్రీకి పరిచయమయ్యాడు. ఆ తరవాత యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో 'అశోక్'.. సూపర్ స్టార్ మహేష్ బాబుతో 'అతిథి' సినిమాలు తెరకెక్కించి ఫ్లాప్స్ అందుకున్నాడు. కానీ తర్వాతి రోజుల్లో మాస్ మహారాజ్ రవితేజ తో 'కిక్'.. రామ్ చరణ్ తో 'ధృవ'.. అల్లు అర్జున్ తో 'రేసుగుర్రం' సినిమాలు తీసి సూపర్ హిట్స్ అందుకున్నాడు సురేందర్ రెడ్డి. మధ్యలో ఎన్టీఆర్ తో తీసిన 'ఊసరవెల్లి'.. రవితేజ తో తీసిన 'కిక్ 2' ఫ్లాప్ అయ్యాయి. ఈ క్రమంలో గతేడాది మెగాస్టార్ చిరంజీవితో పాన్ ఇండియా లెవల్లో 'సైరా నరసింహారెడ్డి' సినిమా తీశాడు. అయితే స్టార్ హీరోలతో సినిమాలు తీసినా సురేందర్ మాత్రం స్టార్ డైరెక్టర్స్ లిస్టులో జాయిన్ కాలేకపోతున్నారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే దీనికి ప్రధాన కారణం కంటిన్యూస్ గా విజయాలు అందుకోక పోవడమేనని సినీ వర్గాలు అంటున్నాయి. 'సైరా' విడుదలైన తొమ్మిది నెలలకు సురేందర్ రెడ్డి రెండు క్రేజీ ప్రాజెక్ట్స్ లైన్లో పెట్టిన సంగతి తెలిసిందే. ఏకే ఎంటర్టైన్మెంట్ బ్యానర్ లో అక్కినేని అఖిల్ హీరోగా ఓ సినిమా చేయనున్నాడు. ఈ చిత్రానికి డైరెక్టర్ సూరి కో ప్రొడ్యూసర్ గా కూడా వ్యవహరించనున్నాడు. దీంతో పాటు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో ఓ సినిమా చేయనున్నాడు. ఎస్సార్టీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై రామ్ తాళ్లూరి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ముందుగా అఖిల్5 చిత్రాన్ని కంప్లీట్ చేసి.. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ తో సినిమా స్టార్ట్ చేయనున్నాడు. ఈ రెండు సినిమాలు సక్సెస్ అయితే సురేందర్ రెడ్డి అగ్ర దర్శకుల లిస్టులో చేరే అవకాశం ఉంది. నేడు 45ఏట అడుగుపెడుతున్న సురేందర్ రెడ్డి.. అప్ కమింగ్ ప్రాజెక్ట్స్ తో బ్లాక్ బస్టర్స్ అందుకోవాలని కోరుకుంటూ 'తుపాకీ డాట్ కామ్' ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తోంది.

## బాలయ్యతో నాల్గవ సారికి నో చెప్పిన హీరోయిన్



ఈమధ్య కాలంలో బాలకృష్ణ నటిస్తున్న హీరోయిన్స్ ను ఎంపిక చేయడం దర్శకులకు చాలా పెద్ద టాస్క్ గా మారిందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ప్రస్తుతం బాలయ్య సినిమాకు దర్శకత్వం వహిస్తున్న బోయపాటికి కూడా హీరోయిన్స్ విషయం చాలా పెద్ద తలనొప్పిగా మారిందంటున్నారు. ప్రతి సినిమాకు కూడా హీరోయిన్ ఇష్యూ అవుతుంది అంటూ వార్తలు వస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా బాలకృష్ణ నటిస్తున్న సినిమాల్లో వీరిద్దరి కాంబోలో రూపొందుతున్న సినిమా కోసం ఎంతో మంది ని హీరోయిన్స్ గా పరిశీలించారనే వార్తలు వచ్చాయి. కాని ఇంకా అధికారికంగా మాత్రం క్లారిటీ రాలేదు. ఈ సినిమా కోసం సోనాల్ చౌహాన్ ను సంప్రదించగా ఆమె కూడా నో చెప్పిందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. బాలకృష్ణ కు జోడీగా సోనాల్ చౌహాన్ ఇప్పటి వరకు లెజెండ్.. డిక్టేటర్.. రూలర్ సినిమాల్లో నటించింది. ఆ మూడు సినిమాల వల్ల సోనాల్ కు కనీసం గుర్తింపు రాలేదు. అందుకే బాలయ్య సినిమాలో మళ్లీ అవకాశం వచ్చినా నటించేందుకు ఆసక్తిగా లేదనే వార్తలు వస్తున్నాయి. బోయపాటి సూచన మేరకు ప్రొడక్షన్ మేనేజర్ ఒకరు ఆమెతో మాట్లాడారు అని ఆమె నో చెప్పిందని మీడియా సర్కిల్స్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆఫర్లే లేని సోనాల్ కు బాలయ్య ఆఫర్ చాలా పెద్ద విషయం. అలాంటిది ఎలా నో చెప్తుంది అంటూ కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ ఆమెకు నిజంగానే ఆఫర్ వస్తే మాత్రం బోయపాటి కోసం అయినా నటించేందుకు ఓకే చెప్పాలి కదా అంటున్నారు. మూడు సార్లు బాలయ్య తో సోనాల్ నటించింది. నాల్గవ సారి నో ఎందుకు చెబుతుందని కొందరు అంటున్నారు. అసలు విషయం ఏంటీ అనేది సోనాల్ నోరు విప్పుతే కాని క్లారిటీ రాదు.

## నిహారిక.. పెదనాన్నతో సెల్ఫీ ఆల్బమ్‌కే హైలైట్

అంటే అభిమానం... గౌరవం. తాను మాట్లాడే ఏ సందర్భంలోనూ పెదనాన్న గురించి ప్రస్థావన వస్తే ప్రేమాభిమానాన్ని నిహారిక ఏనాడూ దాచుకోలేదు. పెదనాన్న సినిమాలో ఒక చిన్న అవకాశం వచ్చినా చాలు..! అంటూ సైరా-నరసింహారెడ్డిలో తళుక్కున మెరిసే గిరిజన బిజిలీ పాత్రలో కనిపించింది. ఒక యుద్ధ సన్నివేశంలో ఇలా వచ్చి అలా మటుమాయమయ్యే పాత్ర అది. అయినా నిహరిక అభిమానులు చిల్ అయ్యారు. అదంతా సరే కానీ కుందనపు బొమ్మ నిహారిక పెళ్లికూతురైంది. ఈ పెళ్లిలో పెదనాన్న సందడి అంతా ఇంతా కాదు. నిన్న నాగబాబు ఇంట పెళ్లికూతురిని చేసిన వేడుకలోనూ పెదనాన్న పెద్దమ్మ తన చెంతనే ఉన్నారు. అప్పుడు ఎక్స్ క్లూజివ్ గా ఇదిగో ఇలా మెగాస్టార్ తో నిహారిక ఓ సెల్ఫీ దిగింది. బహుశా తన పెళ్లి ఆల్బమ్ కే హైలైట్ ఫోటో ఇది. ఎక్స్ క్లూజివ్ గా ఎప్పటికీ దాచుకునే అరుదైన ఫోటో ఇదే అవుతుందేమో! ఈనెల 9న నిహారిక వివాహం ఉదయ్ పూర్ లోని ఉదయ్ ప్యాలెస్ లో జరగనుంది. ఈ వేడుకకోసం ఇప్పటికే ఇరుకుటుంబాలు అక్కడికి చేరుకోగా బంధు మిత్రులు ప్రయాణాల్లో ఉన్నారు.



## సినీ సంఘం భవనంలో అగ్ని ప్రమాదం





తమిళ సినీ కళాకారుల సంఘం (నడిగర్)కు దేశంలోనే గొప్ప పేరుంది. పురాతన సినిమా ఇండస్ట్రీగా ప్రఖ్యాతలు పొందింది. దక్షిణాదిన వెలిసిన అతిపెద్ద సినిమా ఇండస్ట్రీ ఇదీ. తమిళనాడులోని చెన్నై కేంద్రంగా ఈ నడిగర్ సంఘం భవనం ఉంది. తాజాగా ఈ భవంతిలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కొంత సామగ్రితోపాటు కీలక పత్రాలు కూడా కాలిపోయాయని అంటున్నారు. నడిగర్ సంఘానికి చెందిన నిధులు ఎంత ఉన్నాయి? ఎంత ఖర్చు అయ్యాయి? అనే విషయాలతోపాటు నాజర్ నడిగర్ సంఘం అధ్యక్షుడిగా.. విశాల్ కార్యదర్శిగా ఉన్న సమయంలో నడిగర్ సంఘం ఏ కార్యక్రమాలను నిర్వహించి ఎంత మేరకు నిధులు సేకరించిందనే వివరాలకు సంబంధించిన పత్రాలన్నీ ఈ ఆఫీసులో ఉంటాయని అంటున్నారు. దీంతో ఈ అగ్నిప్రమాదం జరగడం అందరలోనూ అనుమానాలకు తావిస్తోంది. ఈ ప్రమాదం నిజంగా జరిగిందా? లేక ఎవరైనా కావాలనే చేయించారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేస్తున్నారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను ఆరాతీస్తున్నారు.

## అరే..! జక్కన్నపై సీనియర్ నాయిక కినుక!



అవును .. ఆమె అలిగింది. తన డైరెక్టర్ పైనే కినుక వహించింది. కారణం తన కోసం సరైన పాత్రను ఆఫర్ చేయలేదని. ఛాన్స్ ఇచ్చినా కానీ తనకంటూ ఒక్క సాంగ్ అయినా లేదట. కనీసం యువహీరోలతో రొమాన్స్ చేసే ఛాన్స్ కూడా ఇవ్వలేదు. ఏ యాంగిల్‌లో చూసినా తాను చేస్తున్నది రొటీన్ రోల్ అని తెలుసుకుని కాస్త కినుక వహించిందట. ఇంతకీ ఎవరీ భామ? ఎవరిపై అలిగింది? అంటే.. అందాల శ్రీయ జక్కన్నపై అలిగిందట. సీనియర్ బ్యూటీ శ్రీయ కొంత గ్యాప్ తర్వాత తిరిగి టాలీవుడ్ లో ఘనమైన ఎంట్రీ కోసం తహతహలాడుతోంది. ఈ తహతహలోనే ఎస్.ఎస్.రాజమౌళి తనకు ఆర్.ఆర్.ఆర్ లో నటించే ఆఫర్ ఇచ్చారు. అయితే అది పరిమితంగా ప్రదర్శనకు ఉన్నది మాత్రమేనని ముందే చెప్పారట. 15 నిమిషాల నిడివితో కనిపించి వెళ్లిపోయే రోల్. అయినా అప్పుడు కాదని అనుకోలేదు. కానీ ఇప్పుడు తన పాత్రలో ఇంకేదైనా ఉంటే బావుణ్ణు అంటూ ఫీలవుతోందట. ఇటీవల విదేశీ క్రీడాకారుడిని పెళ్లాడి బార్సిలోనా వెళ్లిపోయింది 38ఏళ్ల శ్రీయ. ప్రస్తుతం సంసార సరిగమల్ని ఆస్వాధించే పనిలో ఉంది. అయితే టాలీవుడ్ లో ఏదైనా పెద్ద ఆఫర్ వరిస్తే మాత్రం వదులుకునేందుకు సిద్ధంగా లేదు. తదుపరి గమనం అనే సినిమాలోనూ ఈ అమ్మడు నటించనుంది. అయితే ఆర్.ఆర్.ఆర్ లో అతిథి పాత్ర మాత్రమే చేయనుంది. రాజమౌళి ఇంతకుముందు ఛత్రపతి చిత్రంలో శ్రీయకు అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే. మళ్లీ ఇప్పుడు మరో ఆఫర్ ఇచ్చారు. తెలుగులో నాగార్జున తర్వాత ఇతర అగ్ర హీరోలెవరరూ ఛాన్సులివ్వలేదు ఎందుకనో.

## అదిరిపోయేలా ఆచార్య ఫ్లాష్బ్యాక్ సీన్స్.. మెగా ఫ్యాన్స్కు పండగే..!



'మెగాస్టార్ కొత్త సినిమా 'ఆచార్య' కోసం మెగా అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాకు వరుస విజయాలతో దూసుకుపోతున్న కొరటాల శివ దర్శకత్వం వహిస్తుండటంతో భారీ అంచనాలే ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ మోషన్ పోస్టర్ మెగా అభిమానులను విపరీతంగా అలరించింది. ఓ గొప్ప సామాజికఅంశంతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్టు టాక్. మరోవైపు ఈ చిత్రంలో మెగా పవర్స్టార్ చరణ్ కూడా నటిస్తుండటంతో ఫ్యాన్స్కు ఎక్కడ లేని ఉత్సాహం వచ్చింది. కొరటాల శివ గత చిత్రాలన్నీ సూపర్హిట్ లే. ప్రతి సినిమాలోనూ ఏదో ఒక సామాజిక సందేశం ఉంటుంది. దీంతో మెగా అభిమానులతో పాటు ఇటు సినీ అభిమానుల్లోనూ ఆచార్యపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమాలో చిరంజీవి దేవాదాయశాఖ ఉద్యోగిగా నటిస్తున్నట్టు సమాచారం. అయితే పది నిమిషాల ఫ్లాష్ బ్యాక్లో మాత్రమే చిరంజీవి అలా కనిపిస్తారని టాక్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. చిరు డబుల్ రోల్ చేస్తారని టాక్. చరణ్ ఓ నక్సలైట్గా కనిపిస్తారని సమాచారం. చరణ్ పాత్ర ఎన్ని నిమిషాలు ఉంటుందనే విషయంపై క్లారిటీ లేదు. మరోవైపు చిరుకి జోడీగా కాజల్ను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. జనవరి 1 నుంచి రామోజీఫిల్మ్సిటీలో జరగబోయే షూటింగ్లో కాజల్ నటించనున్నది. ఓ స్పెషల్సాంగ్లో రెజీనా అలరించనున్నది. కొణిదెల ప్రొడక్షన్స్లో రామ్చరణ్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఆదిలోనే ఈ సినిమాను వివాదాలు చుట్టుముట్టాయి. ఈ సినిమా కోసం చిరంజీవి బరువు తగ్గాడు. ఆచార్య స్టోరీ ఇదేనంటూ ఇప్పటికే పలు వెబ్సైట్లలో కథనాలు వచ్చాయి. వీటిని చిత్ర యూనిట్ ఖండిస్తూ వస్తున్నది.

## ఆమె ఈ సినిమాలో హీరో.. నేను కాదు



ఈమధ్య కాలంలో వరుసగా సినిమాలు చేస్తున్న యంగ్ హీరో సత్యదేవ్ ప్రస్తుతం 'గుర్తుందా శీతాకాలం' సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు నాగశేఖర్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ మూవీ లవ్ మాక్ టెయిల్ కు గుర్తుందా శీతాకాలం అధికారిక రీమేక్ అనే విషయం తెల్సిందే. ఈ సినిమాలో తమన్నాతో పాటు కీలక పాత్రల్లో మేఘా ఆకాశ్.. కావ్యశెట్టి నటిస్తున్నారు. ఇప్పటికే మొదటి షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న ఈ సినిమాను రెండవ షెడ్యూల్ గత నెలలోనే ప్రారంభించాల్సి ఉన్నా తమన్నాకు కరోనా వల్ల ఆలస్యం అయ్యింది. తమన్నా కరోనాను జయించి.. ఇటీవలే 11త్ అవర్ వెబ్ సిరీస్ షూటింగ్ లో కూడా పాల్గొంది. అందుకే త్వరలోనే మళ్లీ గుర్తుందా శీతాకాలం సినిమా సెకండ్ షెడ్యూల్ ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సినిమా గురించి సత్యదేవ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ సినిమాలో నా కంటే తమన్నా పాత్ర ఎక్కువగా ఉంటుంది. ఆమె ఈ సినిమాకు నిజమైన హీరో అన్నట్లుగా సత్యదేవ్ అన్నాడు. లాక్ డౌన్ సమయంలో ఎన్నో కథలు విన్నా కూడా వెంటనే కనెక్ట్ కాలేదు కాని ఎప్పుడైతే ఈ కథ విన్నానో వెంటనే కనెక్ట్ అయ్యి నటించాలనే నిర్ణయానికి వచ్చాను అన్నాడు. తమన్నా ఈ సినిమాలో నటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశాడు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com